ఎంపీఎల్ కంపెనీ విస్తరణ ఆపాలని వినతి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎంపీఎల్ కంపెనీ విస్తరణను ఆపివేయాలని వెలిమినేడు గ్రామానికి చెందిన యువకులు పోలగోని విజయ్ ప్రసాద్, దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,అంతటి సురేష్, సురుగూరు శివకుమార్ రెడ్డి కోరారు. కంపెనీ విస్తరణను ఆపాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి, చిట్యాల ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. కంపెనీల వల్ల వెలిమినేడు ఊరు ఆగమైతుందని, వెంటనే కాలుష్య కంపెనీలను తరిమికొట్టాలన్నారు. దీని పై స్పందించిన అధికారులు త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణ పై నిర్ణయం తీసుకుంటామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బు శంకర్, కొంపల్లి అభిలాష్ పాల్గొన్నారు.

జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-పెద్దవూర

నవోదయ విద్యాలయ సమితి 6వతరగతిలో ప్రవేశాలకు సంబంధించిన అడ్మిట్ కార్డులు, హాల్ టిక్కెట్లు విడుదలయ్యాయి. పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 649 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. గత సంవత్సరం నవోదయ విద్యాలయ సమితి 6వ తరగతిలో ప్రవేశానికి 20 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాశారు. వీరిలో 50 వేల మంది పిల్లలు మాత్రమే నవోదయ విద్యాలయ 6వ తరగతిలో ప్రవేశం పొందగలిగారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చలకుర్తి గ్రామక్యాంపు జవహర్ నవోదయపాఠశాలలో 2024-25 విద్య సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించబోయే జవహర్ నవోదయ ఎంపిక పరీక్ష జనవరి 20 వ, తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యాశాఖాది కారులచే నియమించబడిన పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https/navodaya.gov.inలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునీ ప్రిన్సిపాల్ నాగభూషణం మంగళవారం తెలిపారు. డౌన్‌లోడ్‌లో ఏమైనా ఇబ్బందులు కలిగినట్లయితే 7794037457 నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని తెలిపారు.

అధికారులు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి
- తూతూ మంత్రంగా స్థాయి సంఘ సమావేశాలు



నవతెలంగాణ-నల్గొండటౌన్

అధికారులు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఒకటవ స్థాయి సంఘం (ఆర్థికం), ఏడవ స్థాయి సంఘం (పనులు) రెండవ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి) నాలుగవ స్థాయి సంఘం (విద్య, వైద్యం) స్థాయి సంఘం సమావేశంలో మాట్లాడారు. అద్దంకి హైవే నుండి కాశివారిగూడెం వయా రాజుపేట నుండి గంగన్న పాలెం వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నిధుల కింద మంజూరైన రోడ్లను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారం ఆర్ అండ్ బి కింద కన్వర్ట్ చేసి నిధులు మంజూరు చేయాలని తిప్పర్తి జడ్పిటిసి పాశం రాంరెడ్డి అధికారులను కోరారు. మూడవ స్థాయి సంఘము (వ్యవసాయము) జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అధ్యక్షతన జరిగిన సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. ఐదవ స్థాయి సంఘము (మహిళా సంక్షేమ స్థాయి కమిటీ) సమావేశము చింతపల్లి జడ్పిటిసి కంకణాల ప్రవీణ అధ్యక్షతన జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అధికారులను కోరారు. అంగన్వాడి పాఠశాలలో పిల్లల శాతం పెంచాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో కొన్ని అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఉండడం లేదని స్కూళ్లకు పిల్లలు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో కొన్ని సెంటర్లు అద్దె భవనాలలో నడుస్తున్నాయని ప్రభుత్వం వెంటనే సొంతభవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు ప్రతిరోజు ఏదో ఒక సెంటర్ ను తనిఖీ చేయాలని అన్నారు. ఈ సమావేశాలలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వై శ్రీనివాస్ రెడ్డి, వివిధ స్థాయి సంఘాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బిల్కిస్ బానో కేసు తీర్పుపై ఐద్వా హర్షం

- గుజరాత్ రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలి
- పాలడుగు ప్రభావతి కేంద్ర కమిటీ సభ్యురాలు



నవతెలంగాణ-నల్గొండటౌన్

భారత సుప్రీంకోర్టు బిల్కిస్ బానో కేసుపై తీర్పునిస్తూ ఆ కేసులో ముద్దాయిలైన 11 మంది విడుదల అవటానికి కారణమైన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. రెండు వారాలలోగా 11 మంది ముద్దాయిలను విడుదల అయిన జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సిందిగా ఆదేశాలిచ్చింది. ఈ తీర్పును అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిల్కిస్‌బానోపై అత్యాచారం చేసి హత్యచేసిన ఈ కేసులో ముద్దాయిలకు మరణశిక్ష విధించ దగినప్పటికీ దానిని యావత్ జీవకారాగార శిక్షగా మార్చు చేశారని పేర్కొన్నారు.కొన్ని కోర్టు సవరణలను అడ్డం పెట్టుకుని 14 ఏళ్ల శిక్షకాలం తరువాత వారికి రెమిషన్ అవకాశాన్ని గుజరాత్ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. వాస్తవానికి కేసు విచారణ జరిగిన, శిక్ష విధించిన మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే రెమిషన్ గురించిన సిఫారసు చేసే అవకాశం ఉన్నదన్నారు. కానీ, ఆ హక్కును అడ్డం పెట్టుకొని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ సిఫారసు చేసిందని ఆ విధంగా భయంకర నేరానికి పాల్పడిన 11మంది ముద్దాయిలకు 75 ఏళ్ల స్వాతంత్ర అమృతకాలం అని పేరుపొందిన 2022 ఆగస్టు 15న విడుదల అయ్యే అవకాశం లభించిందని తెలిపారు. వారిని గుజరాత్ రాష్ట్ర బిజెపి నాయకులు దండలతో అభినందనలతో స్వాగత సత్కారాలు నిర్వహించటం విజయోత్సవాలు జరిపటం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు, తనకు లేని అధికారాలను ఉపయోగించుకుని బిల్ కిస్ కేసులో ముద్దాయిలకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ వచ్చేట్లు చేయటాన్ని తప్పు పట్టిన దృష్ట్యా, తక్షణమే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం రాజీనామా చేయాలన్నారు. నేడు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను పూర్తిగా ఖండిస్తూ సుప్రీం కోర్టు తీర్పునివ్వడం ఐద్వా హర్షం వ్యక్తం చేస్తుందని తెపారు. గుజరాత్ రాష్ట్ర క్యాబినెట్ రాజీనామా చేయాలని ఐద్వా తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నిర్వహించిన రైతు సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు అమలుపరుస్తూ ధరణిలోని లోపాలను సవరించి రైతుల రికార్డులలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని కోరారు. రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధరపై 500 రూపాయలు బోనస్ గా ఇస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్,రైతు సంఘం మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, అవిశెట్టి నర్సింహా , శీలా రాజయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యజమానుల పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-చండూరు

గ్రామాలలో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పల్లె కళ్యాణి అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైనా షాప్ యాజమానులపై ఎక్సైజ్శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని జెడ్పీటీసి కర్నాటి వెంకటేశం ఎస్సై గురువయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో మండలంలోని పలుశాఖల పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ గ్రామాల్లో విచ్చలవిడిగా బెలుషాపులు గుట్టుచప్పుడు కాకుండా సర్వహిస్తుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వైన షాపుల నుండి బెల్టుషాపులకు మద్యం తరలిస్తున్న వారిని గుర్తించి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయలని అన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల వద్దకు వచ్చే వాదితులకు, ధరణి పోర్టల్ సమస్యను సాకుగా చూపుతూ రెవెన్యూ అధికారులు న్యాయం చేయడం లేదని ఈతీరును మార్చుకోవాలని రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. గట్టుపుల చండూరు మండలాలకు భూసర్వేయర్ ఒక్కటే కావడం తో సమస్య మరింత జటిలం అవుతుందని, మరొకరిని నియమించాలని ఉన్నతాధికారులను కోరారు. ఎంపీపి పల్లె కళ్యాణి మాట్లాడుతూ మండలంలో ఉన్న కొంత మంది అధికారులు అలసత్వంతో గ్రామాల్లో సమస్యలు తిష్ట చేసునాయని అన్నారు. తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా తేరట్పల్లి, కమ్మగూడెం, శేరిగూడెం గ్రామాల్లో పనులు చేపట్టడానికి ఫీల్‌అసిస్టెంట్ లు లేకపోవడంతో పనులు చేపట్టడం లేదని, అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని తేరటపల్లి ఎంపీటీసీ గోరిగే సత్తయ్య సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వెటర్నరీ వైద్యాధికారి బాలకృష్ణ తమ విదులకు సకాలంలో హాజరు కాకపోవడంతో అనారోగ్యంతో ఉన్న మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు సమావేశానికి గైర్హాజరు పై బంగారిగడ్డ సర్పంచ్ పల్లె వెంకటయ్య నిలదీశారు. నివేదిక లేకుండా తమ కార్యాలయ సిబ్బందిని సమావేశానికి పంపిం చడంతో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోవడంతో ఎంపీడీఓ కల్పించుకుని సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం తో సద్దుమణిగింది. మండల విద్యాధికారి తమకు ఇంచార్జి మాత్రమేననే సాకుతో మండలంలో ఉన్న విద్యా సమస్యలను పట్టిం చుకోవడ లేదని ఎంపీటీసి పల్లె వెంకన్న ఆరోపించారు. గ్రామాల్లో ప్రజాసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలోప్రజాప్రతినిదులను భాగస్వామ్యం కల్పించడం లేదంటూ పలువురు సభ్యులు ఆరోపించారు. సమావేశంలో ఎంపీడీఓ యాకూబ్నాయక్ తహశీల్దార్ రవీందర్రెడ్డి తోపాటు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అంగన్వాడీలపై ఎస్మా అన్యాయం

నవతెలంగాణ-నల్గొండటౌన్



పెరిగిన ధరలకనుగుణంగా జీతాలు పెంచమని అడిగితే ఎస్మా ప్రయోగించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ సీడీపీఓ కార్యాలయం ఎదుట నల్ల జెండాలు, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వేతనాల కోసం సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడీలపై ఎస్మా పేరుతో జీవో నెంబర్ రెండు తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.అధికారంలోకి వచ్చిన నాడు ఏపీ జగన్మోహన్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువజీతాలు పెంచుతానని చెప్పిన మాటలు ఎటు పోయాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునంద, సముద్రమ్మ సరిత ,రేణుక , అనిత, శ్రీలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ అధ్యాపకుడు శంకరాచారికి డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూ కెమిస్ట్రీ భాగం అధ్యాపకుడు జే.శంకరాచారికి ఉస్మానియా విశ్వవి ద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఉస్మానియా విశ్వవి ద్యాలయం కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులు ఆచార్య ఆనందరావు పర్యవేక్షణలో డిజైన్ అండ్ సింథసిస్ ఆఫ్ ఫ్యూజ్డ్ హెటరోసైక్లిక్ కాంపౌండ్స్ కంటేనింగ్ నైట్రోజన్ అండ్ సల్ఫర్ ఆటమ్స్ అండ్ దేర్ ఇన్ సిలికో స్టడీస్" అంశంపై పరిశోధించి తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించి శంకరా చారి. జే. డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నైట్రోజన్ యుస్డ్ కాంపౌండ్ తయారీ ద్వారా వ్యవసాయంలో అధిక ఉత్పత్తులను సాధించవ చ్చునని, పర్యావరణ హితమైన ఇతర మూలకాల తయారీ, ఈ విధానం ద్వారా వివిధ ప్రోటీన్ లను జతపరచుట, ఆటం ఎకానమీ చర్యలలో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. శంకరాచారి స్వగ్రామం,నల్లగొండ జిల్లా మాడుగులపల్లి. నల్లగొండ , హైదరాబాదులో విద్యాభ్యాసం అనంతరం, ఎంజియూ రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకులుగా దశాబ్ద కాలంగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి శంకరాచారిని మంగళవారం అభినందించారు. ప్రతి అధ్యాపకులు సమాచా పర్యావరణ హితమైన ప్రయోగాలను పూనుకోవాలని సూచించారు. తమ సహచరుడు కి రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్సాగర్, ఆచార్య అన్నపూర్ణ, ఆచార్య వసంత, అమరేందర్, శ్రీధర్, రవీందర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నివాసులు లావురి బిచ్చనాయక్ (70) అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యా లగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు హౌసింగ్ బోర్డు చేరుకొని బిచ్చనాయక్ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి, పూలమాలలేసి నివాళులర్పించారు. వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ లావురి మేఘ్యనాయక్, సీనియర్ నాయకులు పడిగపాటి పెదకోటిరెడ్డి, సర్పంచ్ లావూరి శ్రీనునాయక్, ఎంపీటీసీ లక్కిసింగ్, కందుల నాగిరెడ్డి, పడిగపాటి శ్రీనివాస్ రెడ్డి, లావురీ కీర్య నాయక్, దస్రునాయక్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కొండ మల్లేపల్లి ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు భరోసా పథకం అమలు చేయాలన్నారు.నెలకు రూ.15వేలు జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో,జీవనోపాధి కోల్పోయి,గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్2024 క్యాలెండర్‌ను మండల నోడల్ అధికారి కె శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను నెమరువేసుకుంటూ తప్పొప్పులను సమీక్షించుకోవడం వల్ల సరైన దిశలో పయనించడానికి ఉపకరిస్తుందన్నారు.అందుకు డైరీ రాయడం తప్పనిసరి అన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి వడిత్య రాజు మాట్లాడుతూ పదోన్నతికి టెట్ తప్పనిసరి చేయడంతో ఉపాధ్యాయుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ , మండల అధ్యక్షుడు ఎరనాగుల సైదులు మాట్లడుతూ ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం ఉద్దేశించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్, టిఎస్‌జిఎల్ఐ ,తదితర పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులన్నింటినీ ఈ ఆర్థిక సంవత్సరంలోనే మంజూరు చేయాలని, కేజీబీవీ ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు సరైన సమయంలో జీతాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ .మోతీలాల్, ఉపాధ్యక్షులు శ్రీదేవి, సీనియర్ నాయకులు హేము, వినయ్‌కుమార్, రెడ్యానాయక్ శైలజ కుమారి, జానీ బేగం,బిందు,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం విజయవంతం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నాంపల్లి, చింతపల్లి, మర్రిగూడ, గట్టుప్పల్ మండలాలలోని పాఠశాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయుల తెలుగు కాంప్లెక్స్ సమావేశం మంగళవారం విజయవంతంగా ముగిసింది.ఈసందర్భంగా ఎంఈఓ గుర్వారావు హాజరై మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు సులభతర బోధనగావించడంలో భాగంగా చదవడం, రాయడం నేర్పించడంలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గురుతరమైనదన్నారు.కార్యక్రమానికి ఆర్పీలుగా కత్తి కృష్ణారెడ్డి దామోదరాచారి వ్యవహరించారు.

ఘనంగా నోముల నర్సింహయ్య జయంతి



నకిరేకల్..

నవతెలంగాణ-నకిరేకల్

మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 68వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నకిరేకల్ మెయిన్ సెంటర్లో ఆకుల సోమన్న మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, సోమన్న మిత్రమండలి సభ్యులు మామిడి సర్వయ్య, మాచర్ల సైదులు, బొజ్జ సుందర్, ఏర్పుల తాజేశ్వర్, గాధగోని కొండయ్య మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాల యువత రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి నోముల నర్సింహయ్య మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి ప్రతినిధులు మామిడి రమేష్, పున్యమూర్తి లింగయ్య ,వంటేపాక వెంకటేశ్వర్లు ,క్రిష్ణ ,అంబేద్కర్ ,సాకుంట్ల నర్సింహా ,రాచకొండ గణేష్, నోముల గోవిందారాజు , ఆకుల సుధాకర్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ నాగార్జునసాగర్ హిల్ కాలనీలో దివంగత మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య జయంతి వేడుకలను మాజీఎమ్మెల్యే నోముల భగత్,బిఆరెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం హిల్ కాలనీలోని నెహ్రూ పార్క్ లో ఉన్న నర్సింహయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మంద రాఘువీర్,నల్గొండ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, ప్రధాన కార్యదర్శి భూషరాజుల క్రిష్ణయ్య, చంద్రయ్య, శ్రీకర్ నాయక్, శివాజి నాయక్,శ్రీను,నకిరేకంటి సైదులు, రామస్వామి, హజి, నజీర్, కొండల్, అర్జున్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు మాజీశాసనసభ్యులు నోముల నర్సింహయ్య 68వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు జటావత్ రవినాయక్ నర్సింహయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరంస్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కర్నాటి మునిరెడ్డి, రమావత్ శ్రీకర్‌నాయక్, శివాజీనాయక్,పెద్దవూర మండలబీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు,తుంగతుర్తి సర్పంచ్ గౌరవ సలహాదారుమెండే సైదులు యాదవ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రవినాయక్, వైస్‌చైర్మెన్ రామలింగయ్య, డైరెక్టర్ పొదిల శ్రీను, మాజీ డైరెక్టర్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్లు శ్రీనుయాదవ్, రామాంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసచారి,చెన్ను వెంకట్‌రెడ్డి, బుడిగపాక లక్ష్మయ్యమల్లికార్జున నాయక్, కార్మిక విభాగ నాయకులు చినపాక రమేష్, యూత్ మహేష్ గౌడ్ గారు, కొండయ్య,ఆడెపు సైదులు, ప్రసాద్‌నాయక్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

'మాదకద్రవ్య వ్యసనం- దాన్ని నియంత్రించడం ఎలా' అనే అంశంపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20, 21వ తేదీల్లో పోలీసు ఆడిటోరియంలో జిల్లా స్థాయి వ్యాస రచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు సీఐలు సత్యనారాయణ, రాఘవేంద్ర, నర్సింహ రావులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైమరీ స్కూల్‌కు చెందిన 2,3,4 తరగత విద్యార్థులు, అప్పర్ ప్రైమరీ 5,6,7 తరగతుల విద్యార్థులు, హై స్కూల్ 8,9,10 తరగతి విద్యార్థులు, హయ్యర్ సెకండరీ స్కూల్ 11,12వ తరగతి విద్యార్థులు, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ విద్యార్థులు విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.

సీజ్ చేసిన వాహనాలకు 11న బహిరంగ వేలం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ ట్రాలీ, ఒక కారును జిల్లా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశానుసారం ఈనెల 11న ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని మిర్యాలగూడ ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 11న ఉదయం 11గంటలకు ఎక్సైజ్ స్టేషన్ వద్ద జరిగే వేలంలో పాల్గొనాలన్నారు. ఇతర వివరాలకై మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపాలి



నవతెలంగాణ-దేవరకొండ

నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాద నలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో పంచాయి తీరాజ్ ,ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్‌బీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించ నున్నందున అధికారులు ఆయా ప్రాంతాలకు కావాల్సిన అభివృద్ధి పనులకు ప్రతిపాదన సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఈఈలు ఖజాన్‌గౌడ్, రామచంద్రారెడ్డి, జగత్ జ్యోతి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని సన్మానించిన కైలాస్ నేత



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేత మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సాల్వతో సన్మానం చేసి రాజగోపాల్ రెడ్డి ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు . ఈ సందర్భంగా కైలాస్ నేత మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ నియంత పాలన ను అంతం చేయడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీలో అవకాశం దొరికినప్పుడల్లా అగ్గి రవ్వ లాగా ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతుగా పనిచేసిన రాజగోపాల్ రెడ్డి కి రాబోయే క్యాబినెట్లో మంత్రి పదవి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల మల్లయ్య , బొల్లం వెంకన్న , సాగర్ల లింగస్వామి , పందుల నరసింహ , బొడ్డు యాదయ్య , సంగిశెట్టి పరమేష్ , ఆరేళ్ల సైదులు , పందుల సంపత్ , జిట్టగోని సైదులు , తదితరులుపాల్గొన్నారు

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండలంలో కస్తూర్బా పాఠశాల మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని బాలికలకు చదువుపై శ్రద్ధ వహిస్తూ ఉన్నత విద్యను కొనసాగించాలని, ఒంటరిగా వెళ్లకూడదన్నారు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ చైల్డ్ మ్యారేజ్లి, లింగ విచక్షణ, చైల్డ్ అబ్యూస్ మరియు వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పిస్తూ టోల్ ఫ్రీ నెంబర్ 1098 100 181 కు కాల్ చేసి తెలియచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ఎస్.నాగలక్ష్మి,టీచర్స్ గీతా,స్వప్న, అంగన్వాడీ టీచర్స్ శోభ, రమాదేవి, మణెమ్మ, నారాయణమ్మ,కిశోర బాలికలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని చౌటపల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి, సీనియర్ నాయకులు అయితగాని పెద్ద వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి మంగళవారం పార్టీ మండల కమిటీ రూ.10వేల ఆర్థికసాయం అందజేసింది.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వెంకన్న మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్, సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కే.వెంకట్‌రెడ్డి, సయ్యద్ రన్‌మియా, పొడిచెట్టి రాము,చల్లలింగయ్య, ఇరిగెల వెంకట్‌రెడ్డి,సీతక్క, అయితగాని అంతమ్మ, భాస్కర్‌గౌడ్, కాశమ్మ, శివ,నాగఉష తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల కేంద్రానికి చెందిన నాగార్జున హైస్కూల్ కరస్పాండెంట్ ఈనాడు రిపోర్టర్ మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.కాగా మంగళవారం భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ మృతురాలి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామ చంద్రయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి కాప రవికుమార్, మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, నాయకులు భూతం సాగర్ ఉన్నారు.



ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయమని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన ఉప్పల కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కోదాడ నియోజకవర్గంలో పార్టీని అగ్రభాగంలో నిలపడంలో కాంతారెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు.మరి ముఖ్యంగా మునగల పరగణాలో పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. మునగాల మండలంలో శత్రువుల నిర్బంధాలను తట్టుకొని, పార్టీని బలమైన పార్టీగా నిలబెట్టడంలో కాంతారెడ్డి కృషి ఎంతో ఉందన్నారు.



సూర్యాపేటలో..



కోదాడలో...

కష్టకాలంలో పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడిన యోధులన్నారు. రైతాంగ సమస్యలు, వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు.పదేండ్ల పాటు మునగాల సర్పంచ్‌గా, మరో 25 సంవత్సరాలు మునగాల సింగిల్ విండో చైర్మెన్‌గా, ఐదు దశాబ్దాలు పాటు ఎల్ 33ఎత్తిపోతల పథకం చైర్మెన్‌గా పని చేశారని చెప్పారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు,కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లాపల్లి నర్సింహారావు,వీరబోయిన రవి, చిన్నపంగ నర్సయ్య,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య, కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శం

కోదాడరూరల్ : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని సుందరయ్య భవనంలో కాంతారెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కాంతారెడ్డి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి, మట్టిపల్లి సైదులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకట్‌రెడ్డి, జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,నడిగూడెం, చిలుకూరు, అనంతగిరి మండలాలకార్యదర్శులు బెల్లంకొండ సత్యనారాయణ, నాగటి రాములు, రాపోలు సూర్యనారాయణ, కాంతారెడ్డి కుమారుడు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా వైద్యశాల వైద్యులు సూర్యనారాయణ, డాక్టర్ జాస్తి సుబ్బారావు ,డాక్టర్ ఎల్ భాస్కర్‌రావు,అడ్వకేట్ వి.రంగారావు,కుక్కడపు నలిని, దాసరి శ్రీను, భీమయ్య పాల్గొన్నారు.

క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు కాంతారెడ్డి

మునగాల: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఒక క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టుగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పల కాంతారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లా కమిటీసభ్యులుదేవరం వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఆపార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక భవనంలో కాంతారెడ్డి ప్రథమ వర్ధంతిసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిదశలోనే వామపక్ష బావాలు కలిగిన కాంతారెడ్డి కమ్యూనిస్టు పార్టీలో చేరారని తెలిపారు.కార్యకర్త స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు ఎదిగారని చెప్పారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు పార్టీ ముఖ్య నాయకుల్లో కాంతారెడ్డి ఒకరని గుర్తుచేశారు.సుమారు ఏడు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమై పనిచేశారని కొనియాడారు.పార్టీ, ప్రజాసంఘాల బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.నమ్ముకున్న సిద్ధాంతాల కోసం కార్మికులు, కష్టజీవుల హక్కుల కోసం పోరాడారని తెలిపారు.హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలతో పాటు మునగాల పరగణాలో పార్టీ పురోభివృద్ధికి పాటు పడ్డారని గుర్తు చేశారు.అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి పలువురికి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు.ఎన్ని నిర్బంధాలు ఎదురైనా కార్యకర్తలను సమీకరించి మొక్క వోని ధైర్యంతో ముందుకు సాగారని తెలిపారు.సు దీర్ఘ కాలం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా, రాష్ట్ర రైతు సంఘం నాయకులుగా, కోదాడ డివిజన్ పార్టీ కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు.ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.అంతకుముందు కాంతారెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సంతాపసభలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్‌సైదా, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి,డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, శాఖా కార్యదర్శి కిన్నెర వెంకయ్య,దేవరంశ్రీనివాస్‌రెడ్డి, దేవరం శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉప్పలపిచ్చమ్మ, కోదాటి రామ చంద్రు,ఎల్.వెంకటి,గడ్డం వెంకన్న పాల్గొన్నారు.



మునగాలలో..



హుజూర్‌నగర్‌లో...

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ : అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు.మంగళవారం పట్టణంలోని అమరవీరుల భవనంలో తెలంగాణ సాయుధపోరాట యోధులు,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పల కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రజాసంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి అమరులైన నాయకులు ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహం, శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా, రేపాకుల మురళి, వేముల రామకృష్ణ తదిరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ రైస్‌ను గడువు లోపు అందించాలి

- అలసత్వంపై కఠినంగా వ్యవహరిస్తాం
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఖరీఫ్ 2022-23 సీఎంఆర్ రైస్ గడువు లోపు అందించాలని మిల్లర్లకు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు.మంగళవారం సంబంధిత అధికారులు,మిల్లర్లతో ఖరీఫ్ - 2022 సీఎంఆర్‌రైస్‌పై అదనపు కలెక్టర్ ఏ.వెంక ట్‌రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సీఎంఆర్ రైస్ అందించడంలో అలసత్వం చేయొద్దన్నారు.ఈ నెల 30 వరకు ఇచ్చిన గడువులోపు పెండింగ్ సీఎంఆర్ రైస్ ఎఫ్‌సీఐకి అందించాలని సూచించారు. జిల్లాలో మిల్లులకు సబంధించి సూర్యాపేటలోని ఒకటి, కోదాడ 3, నేరేడుచర్ల 2, తిరుమలగిరి 2 లలో ఎక్కువగా సీఎంఆర్ రైస్‌పెండింగ్ ఉందని, ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఖరీఫ్ 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లకు 210261.654 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ అందించగా అందులో ఇప్పటివరకు 163341.070 మెట్రిక్ టన్నుల రైస్ అందించామన్నారు.మిగతా 41920.584 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్‌ను ఈనెల 30లోపు అందించాలన్నారు.లేనిపక్షంలో సంబంధిత మిల్లర్లయాజమాన్యంపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.తదుపరి సీఎంఆర్ పెండింగ్ మిల్లుల వారీగా అదనపు కలెక్టర్‌తో సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి మిల్లర్లు ప్రత్యేక దృష్టిసారించి గడువులోపు అందించాలన్నారు.సంబంధిత అధికారులు మిల్లులలో తనిఖీలు చేపట్టి సీఎంఆర్ రైస్ పై నివేదికలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్ఓ మోహన్‌బాబు, డీఎం రాంపతినాయక్, మిల్లర్లు, సంబంధిత డీటీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలి

నవతెలంగాణ-చిలుకూరు



ఉపాధ్యాయులు రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎస్టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సమాజంలో ఎన్నో విద్య బోధనలు అందించడం వలన వాటిని ఆదర్శంగా తీసుకున్న విద్యార్థులు గొప్ప మేధావిగా ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఎస్టీయూ అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు వెంకటరమణ బీఆర్సీ రెడ్డి పాపారావు రూప్లానాయక్, ఎలగొండ శ్రీనివాస్, సురగాని లింగయ్య గుండు ఆదినారాయణ మంద పుల్లయ్య గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ నారీమణుల పాత్రధారులుగా తేజ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్



మహోన్నత భారతీయ నారీమణుల పాత్రధారులుగా తేజా విద్యార్థులు వారి పాత్రను పోషించి తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ రమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.గుంటూరు జిల్లా వెంకటేశ్వర బాలకుటీరలో నిర్వహించిన మహోన్నత భారతీయ నారీమణుల అన్ని రంగాలలో రాణించిన భారతీయ నారీమణులు (256) మంది జీవిత చరిత్రలను పరిచయం చేసే కార్యక్రమం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో విభిన్న పాఠశాలల నుంచి (256) మంది బాలికలు పాల్గొన్నారు. తేజ విద్యాలయ కోదాడ కుఅవకాశం లభించింది. ఆరో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థినిలు 20 మంది పాల్గొన్నారు .వీరు మహోన్నత భారతీయ మహిళా మణుల పాత్రధారులుగా వేదిక మీద తమ పాత్రను ప్రదర్శించారు. పాల్గొన్న అందరు విద్యార్థులకు లెర్న్ అండ్ హెల్ప్ సంస్థ చైర్మన్ డాక్టర్ జాస్తి శివ గారు సర్టిఫికెట్ , ఇండియాస్ శిరోస్ పుస్తకం ఇచ్చారు.ఇది విద్యార్థులకు జీవితకాల జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ నాగమణి ,ఇన్‌చార్జి రేణుక పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి శోభాయాత్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని సీతారామచంద్రస్వామి వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రామాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు శోభాయాత్ర ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను రథాలపై ఊరేగించారు వీధులన్నీ కూడా రంగురంగుల రంగవల్లులతో అందంగా అలంకరించారు ముగ్గులతో శోభనమానంగా అలంకరించారు 108 కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు వేద పండితులు పదిమంది భక్తి పారాయణం చేశారు ఆలయ అర్చకులు దీవెనలు ఇచ్చారు పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించే ఉత్సవాలలో ఇదొకటి ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు భక్తులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

గాయపడ్డ గీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్



గాయపడ్డ గీత కార్మికునికి ఎక్స్రేషియా ఇప్పించేందుకు కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్,కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని దొరకుంట గ్రామానికి చెందిన ఎడవల్లి వాసు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి కింద పడటంతో హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.విషయం తెలుసుకుని ప్రసాద్ పరామర్శించి మాట్లాడారు.శాసనసభ్యురాలు ఎన్ పద్మావతి రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో ఎక్స్‌గ్రేషియాను త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.అదేవిధంగా ఎక్సైజ్ అధికారులు కూడా త్వరగా ప్రాసెస్ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐల రమేశ్‌గౌడ్, కొమ్మగాని కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని వల్లభాపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన కుమ్మరికుంట్ల లింగయ్య కుటుంబానికి ఆర్థికసాయంగా బీఆర్ఎస్ నాయకులు పర్వతం తిరుపతయ్య మంగళవారం రూ.5 వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుంభం జగనాథం, కుంభం లింగయ్య, నాశబోయిన సైదులు,నాశబోయిన సుధాకర్,యాట రామకృష్ణ, యాట నాగయ్య, గుండుసైదులు,మల్లెబోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్



విద్యార్థులు చిన్ననాటి నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల 5,6 వ తరగతి విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కోర్టును సందర్శించారు.ఈ సందర్భంగా జడ్జిలు మాట్లాడారు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు పలు చట్టాలపై విద్యార్థులకు వివరించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు స్థానిక కోర్టుల విధులను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని బాలాజీనగర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాల వసతిగృహంలో స్వపరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలను బోధించారు.విద్యార్థులు కలెక్టర్‌గా,జిల్లా విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా అలరించారు.ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమాధికారి వంగపల్లిపద్మ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలన్నారు.తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నెరవేర్చాలన్నారు.వసతిగృహాల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని చందుపట్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చైతన్య యువజన మండలి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం చందుపట్ల గ్రామ పంచాయతీ కార్మికులుగా, దశాబ్దకాలానికి పైగా పని చేస్తున్న నల్లగొండ వెంకన్న, కోడి ఉప్పలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య యువజన మండలి సభ్యులు గ్రామ పంచాయతీ కార్మికులను శాలువాలతో సత్కారించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని, మానసిక, శారీరక ధ్రుడత్వానికి క్రీడలు దోహదపడ్తాయన్నారు. స్నేహపూర్వక వాతావరణం కొనసాగుతున్నదని తెలిపారు.ప్రథమ బహుమతి రూ.12వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయబహుమతి రూ.8వేలు, చతుర్థిబహుమతి రూ.6వేలు, పంచమి బహుమతి రూ.4వేలు, ప్రత్యేకబహుమతులు, బెస్ట్‌బౌలర్,బెస్ట్ ఫీల్డర్,బెస్ట్‌బ్యాట్స్‌మెన్, బెస్ట్‌ఆల్‌రౌండర్‌ను ప్రకటించామన్నారు.ఎంట్రీఫీజు రూ.300గా నిర్ణయించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య యువజన మండలి గౌరవ అధ్యక్షులు అనంతులమధు, అధ్యక్షులు భాషపంగుసునీల్, కార్యదర్శి కొలికపంగు వాసు, చందుపట్ల గ్రామ ఎంపీటీసీ కోడి బండ్లయ్య గ్రామపెద్దలు పొనుగోటి సీతారామరావు, కోడి సురేష్, కోడిలక్ష్మణ్, కేయ్యాల రాజ్‌కుమార్, గుద్దేటి శ్రవణ్, భూక్యానాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు నుండి వస్తున్న బూడిదను నివరించండి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలోని కండె వెంకన్న రైస్‌మిల్లు నుండి వెలువడుతున్న మసి బూడిదను నివారించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈవిషయమై స్థానికులు మంగళవారం తహసీల్దార్ మంగకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ రైస్‌మిల్లు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి రోజు కాలుష్యానికి గురవుతున్నారని తెలిపారు.బూడిద తినే ఆహారపదార్థాలు, తాగే మంచినీటిలో పడడంతో శ్వాసకోస సంబంధిత వ్యాధులు, నాడి కణజాలవ్యవస్థ దెబ్బతింటుందని తెలిపారు. కంటివ్యవస్థ సైతం దెబ్బ తింటుందన్నారు.ఈవిషయాన్ని మిల్లు యజమానికి చెప్పినా లెక్కచేయకుండా వ్యహరించడంతో అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడైనా తమ గోస విని తమకు న్యాయం చేయాలని కోరారు.ఈవిషయంలో జిల్లా కలెక్టర్, కాలుష్యం నియంత్రణ మండలి హైదరాబాద్, మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్‌లకు గ్రామ ప్రజల సంతకాలతో కూడిన ఫిర్యాదు ఇచ్చామన్నారు.ఫిర్యాదు చేసిన వారిలో అబ్బగాని భాస్కర్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ సంఘం జిల్లా అధ్యక్షులు దారా మనోహర్ ఉన్నారు.



సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడలో ప్రగతిశీల మహిళా సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హోంశాఖ మద్దతుతో గుజరాత్ ప్రభుత్వం 11 మంది రేపిస్టులు, హంతకులకు మంజూరు చేసిన అకాల చట్ట విరుద్ధమైన విడుదలను సుప్రీంకోర్టు కొట్టు వేసిందన్నారు. దీనిని అందరు ప్రశంసించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పద్మ, రమణ, రాధా, మీనాక్షి, తులసి,పద్మ,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం ఆదర్శ పాఠశాల ఆనంతారం నందు 2024-25 గాను ఆరోతరగతి 100 సీట్లకు, ఏడో తరగతి నుండి పదో తరగతి వరకు ఖాళీ సీట్ల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైందని, ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు http://telangana.cgg.gov.in వెబ్‌సైటులో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.పరీక్ష ఫీజుగా జనరల్ విద్యార్థులు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు మరియు ఈడబ్ల్యూస్ విద్యార్థులు రూ.125 ఫీజుగా చెల్లించాలన్నారు. ప్రవేశాల షెడ్యూల్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు 12 నుండి 22వ తేదీ వరకు ఉంటుందన్నారు. దీనికి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ 01/04/2024, పరీక్ష తేదీ 07/04/2024 ఉంటుందన్నారు. పరీక్ష సమయం ఆరో తరగతికి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, ఏడు నుండి పదవ తరగతి వరకు ప్రవేశాలకు పరీక్ష సమయం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఉంటుందన్నారు.





సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ స్థలం నందు అయ్యప్ప, శివ, సర్వదీక్ష స్వాములకు సన్నిధానంలో 300 మంది స్వాములకు అన్నదానం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్వాములకు అన్న దాతలుగా కామిశెట్టి వెంకటేశ్వర్లు న్యాయవాది స్వాములకు అన్నదాతగా వ్యవరించారు.ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్ నాయుడు, బర్మవత్ సీతా రాంసింగ్, గడ్డం వెంకట సూర్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద బోదుల ఝాన్సీ కుటుంబానికి 50 కిలోల బియ్యం మంగళవారం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి చిన్నవెంకట్‌రెడ్డి, లీగల్ సెల్ జిల్లా వైస్‌చైర్మెన్‌తొర్రునూరి ఈశ్వర్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు తమ వంతు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, బాలయ్యయాదవ్, తొర్రునూరి రాందాసుగౌడ్, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్



ఈనెల 14వ నిర్వహించనున్న శ్రీ గోదా దేవి రంగనాథుల కల్యాణానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హైదరాబాద్ ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికను మంగళవారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేటర్లకు అండగా బీజేపీ

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ బి.వెంకట్



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

బీజేపీ కార్పొరేట్ ఆర్థిక విధానాలు అమలు చేస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్లో నిర్వహించిన రాజకీయ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో మొదటి రోజైన మంగళవారం ఆయన జాతీయ ఆర్థిక,మతోన్మాద, రాజకీయ పరిణామాలు, కర్తవ్యాలు అనే అంశంపై బోధించారు. కేంద్రంలోని బిజెపి భూస్వామ్య,,దనిక రైతుల కు ఉపయోగపడే ఆర్థిక విధానాలను అమలు చేస్తుందన్నారు.బిజెపి పాలనలో అసమా నమానతలతో కూడిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కొంతమంది చేతుల్లోని దేశ సంపద కేంద్రీకృతమై ఉందన్నారు.బిజెపి పాలనలో యువత లో 27 శాతం నిరుద్యోగం పెరిగిందన్నారు.ఉపాధి రహిత ఆర్థిక అభివృద్ధిని అవలంబించడం మూలంగానే దేశంలో అసమానతలు పెరుగుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారన్నారు. దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు.మైనార్టీల మీద దాడులు చేసి మత ఘర్షణలు సృష్టిస్తుందన్నారు. హిందుత్వ మత రాజకీయాలను వర్గ పోరాటాల ద్వారాను అడ్డుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. రాజకీయాలు దేశానికి అతి ప్రమాదకరమన్నారు.



శిక్షణా తరగతులు భవిష్యత్తు ఉద్యమాలకు ఉపయోగపడాలి

సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

చౌటుప్పల్ :సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు భవిష్యత్తు ఉద్యమాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్ లో రెండురోజులపాటు నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ఏర్పాటుచేసిన ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా ఇటీవల చనిపోయిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంతాప తీర్మాణాన్ని బండారు నర్సింహా ప్రవేశపెట్టారు. అనంతరం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతుల్లో చెరుపల్లి మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ క్లాసులను నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకత్వం సరిగా ఉంటేనే మంచిదని రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నెల 17,18 తేదీల్లో రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగనున్నట్టు తెలిపారు. ఈ లోపు జిల్లా ప్లీనరీలు పూర్తిచేయాల్సిందిగా చెప్పారు. జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు శిక్షణ తరగతులు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానసంఘం అధ్యక్షులు బూర్గు కృష్ణారెడ్డి, కార్యదర్శి ఎమ్‌డి.పాషా, కోశాధికారి బండారు నర్సింహా, ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, మేక అశోక్‌రెడ్డి, మంగ నర్సింహులు, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా నాయకులు దాసరి పాండు, అవ్వారు రామేశ్వరి, బుచ్చిరెడ్డి, పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, జిల్లా, మండల, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల తీర్పును అంగీకరించాలి

- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ప్రజలు మార్పు కోరుకున్నారని ,వారి తీర్పును అంగీకరించాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి మంగళవారం, బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన, ఓడిన కసిగా పని చేయాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రసంగాలకు ఆకర్షితురాలునై, రాష్ట్ర సాధనకోసం పని చేసి, తెలంగాణ ప్రజల కష్టాలను కేసీఆర్ చెప్పిన తీరుకు, ఆ కష్టాలు పోవాలంటే తెలంగాణ రాష్ట్రం ఒక్కటే మార్గమని ఆయన దిశా నిర్దేశంతో రాజకీయాల్లోకి వచ్చి ఎన్నో దశాబ్దాలుగా బీఆర్ఎస్ తరపున కొట్లాడిన సందర్భాలున్నాయన్నారు. ఇప్పుడు కూడా ప్రతిపక్ష హోదాలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిచేలా సంక్షేమ పథకాలు గడపగడపకు అందేలా పోరాటం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ ఉద్యమ నాయకురాలుగా అనేక అవకాశాలు ఇచ్చి కిందిస్థాయి నుంచి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వరకు ప్రోత్సహించిందన్నారు. పార్టీ వెంట ఉన్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 50వేల మెజారటీతో ఓడిపోవడం చాలా బాధగా ఉందన్నారు. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడ్డామన్నారు. తన జీవితం అంతా పోరాటమే, మండల, గ్రామ స్థాయి నాయకులు ప్రతి పక్ష పాత్ర పోషించాలన్నారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో ఇంకా ఉన్నారన్నారు. కార్యకర్తలు కసిగా పని చేసి పార్లమెంట్ ఎన్నికలలో సత్తచాటలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ కక్షసాధింపు చర్యలకు పాల్పడితే అందరం కలిసి కట్టుగా పనిచేద్దామన్నారు. ఎలక్షన్స్ లో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బీక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ఓడిపోవడం బాధాకరమైన విషయం, ప్రజలే మార్పు కోరుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై అమలు అవుతాయా అని ప్రజలకే అనుమానం వుందన్నారు. కార్యకర్తలు అదర్యపడొద్దని, బీఆర్ఎస్ జెండా పార్లమెంట్ ఎన్నకల్లో రెపరెపలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మెన్ బీకునాయక్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సుధగానీ హరిశంకర్ గౌడ్, జెడ్పీటసీ తోటకూరి అనురాధ బీరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, సర్పంచులు మొగిలిపాక తిరుమల రమేష్, తోటకురి బీరయ్య, డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రాంచందర్, యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జిన్నా మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ బరిలో గొంగిడి?

బీఆర్ఎస్ అధిష్టానం చూపు గొంగిడి మహేందర్ రెడ్డి వైపేనా?

యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లిలో మంగళవారం పార్టీ క్యాడర్, కార్యకర్తలు గొంగిడి మహేందర్ రెడ్డిని పార్లమెంటు బరిలోబీఆర్ఎస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తుందని చర్చించుకుంటున్నారు.బీఆర్ఎస్ అధిష్టానం కూడా భువనగిరి పార్లమెంట్ టికెట్ గొంగిడి మహేందర్ రెడ్డికే ఇస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి స్పందిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పోటీ చేస్తానని, బరిలోకి దిగితే కచ్చితంగా విజయం సాధిస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తలు క్యాడర్ అంత సిద్ధంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి, పార్టీ విజయం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



వ్యాధులు ప్రబలకుండా చూడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా చూడాలని పి హెచ్ సి డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని శారాజిపేట గ్రామంలో పిహెచ్సి ఆవరణలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల గురించి చర్చించారు.జ్వరాలు నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు యాకయ్య కిష్టయ్య , పెద్దలక్ష్మి , ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

12న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఈ నెల 12న శ్రీ వివేకానంద సేవా సమితిఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఉదయం 9.00 గంటల నుండి 'రక్తదాన శిబిరం' నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు బాదం ప్రకాశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు బండిరాజుల శంకర్, శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రిన్సిపాల్ ను 9948050608 నెంబరుకు కాల్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. .



క్రీడా మైదానం పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని సీఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఈ నెల 12,13,14 న నిర్వహించే సంక్రాంతి సంబురాలు ,జిల్లా స్థాయి గ్రామీణ క్రీడల మైదాన చదును పనులను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి పరిశీలించారు. పరిశీలించిన వారిలో కౌన్సిలర్లు గోమారి సుధాకర్ రెడ్డి , అందే శంకర్ ,హమీద్ పాష ,రత్నపురం శ్రీనివాస్ ,కస్తూరి పాండు గారు,పుట్ట రవి ,హిరేకర్ అమర్నాథ్ ఉన్నారు.

పాలకులు ప్రజల మధ్య వారధి లాంటివి పత్రికలు

ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పత్రికలు పాలకులకు ప్రజలకు వారధి వంటివని,పాలకులకు ప్రజలకు పత్రికలు మధ్యవర్తిత్వం వహిస్తాయని, పత్రిక విలేఖరులుగా సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ కుర్షీద్ పాషా అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎంపిక గెస్ట్ హౌస్ లో జర్నలిస్టులు నిర్వహించారు. ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా తిరునగరి శ్రీనివాస్ (ఆంధ్రప్రభ),తోట మల్లయ్య (ఆంధ్రజ్యోతి),సామల సిద్దులు (ప్రజాపక్షం) ,అధ్యక్షులు గా మహమ్మద్ కుర్షీద్ పాషా (ఆంధ్రజ్యోతి),ఉపాధ్యక్షులు గా మొరిగాడి మహేష్ (నవ తెలంగాణ), కూళ్ల సిద్దులు (వార్త),ప్రధాన కార్యదర్శి గా కొరుటూరి ఉపేందర్ (సాక్షి),కోశాధికారిగా సిరిగిరి స్వామి (ప్రజాపక్షం),సహాయ కార్యదర్శులు గా ఎలుగల కుమారస్వామి (నవ తెలంగాణ), పోతుగంటి సంపత్ కుమార్ (సికె న్యూస్),కార్యవర్గ సభ్యులు గా పి.మాధవరెడ్డి ,వంగరి శివకుమార్,దూడల సాగర్,చింతకింది వెంకటేష్,ఎండీ జహంగీర్,మంగ వెంకటేష్ ,గంగధారి శ్రావణ్, చింతకింది కృష్ణ, సందెన శంకర్, మంచన మల్లేశం,ఎర్రోజు రాజు,జంపాల దశరథ,బోడ శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

కోతుల బెడద నివారించాలని కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో గుంపులు గుంపులుగా వేలాదిగా సంచరిస్తున్న కోతుల బెడదను నివారించాలని కోరుతూ పట్టణకేంద్రంలోని విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డికి ఆ కాలనీ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఒకేసారి వందలాదిగా వస్తున్న కోతుల గుంపుతో ప్రజలు ఇండ్లల్లో కూడా ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. కోతుల గుంపులు ఇండ్లల్లోకి చొరబడి సామగ్రిని చిందర వందర చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అడ్డుకునే ప్రయత్నంలో దాడులకు పాల్పడి ప్రజలను గాయపర్చుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానంగా విద్యానగర్ కాలనీలో ఉన్న ఆసుపత్రులు, విద్యాసంస్థలకు రాకపోకలు సాగించే విద్యార్థులు, ప్రజలను కోతులు గాయాలకు గురిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, కాలనీ అధ్యక్షులు మండలోజు సుభాశ్‌చంద్రచారి, కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు ఢిల్లీ శంకర్‌రెడ్డి, వర్తకసంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి, కాలనీ ప్రతినిధులు ముటుకులోజు ప్రభాకరచారి, పిల్లలమర్రి దామోదర్, సందగల్ల నాగరాజుగౌడ్, కొత్త వెంకటేశ్, ఉయ్యాల జంగయ్య, మూల మల్లేశ్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ లేబర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసిస్టెంట్ లేబర్ డిపార్ట్మెంట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు..చౌటుప్పల్ డివిజన్ పరిధిలో వందలాది కంపెనీలలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు.కార్మికులు పనుల నిమిత్తం లేబర్ డిపార్ట్మెంట్ కార్యాలయం రామన్నపేటకు కంపెనీలకు సెలవులు పెట్టి వెళ్లాల్సి వస్తుంది.రాను పోను శ్రమ వృధా అయిపోతుంది కనుక చౌటుప్పల్ పట్టణ పరిధిలో లేబర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

నేడు మేడిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10గంటలకు బొమ్మలరామారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సుమంత్ కంటి ఆసుపత్రి, భువనగిరి సౌజన్యంతో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ భువనగిరి సెంటర్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ సుమంత్ రెడ్డి కంటి వైద్య పరీక్షలు చేసున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి, అసిస్టెంట్ గవర్నర్, క్లబ్ మాజీ అధ్యక్షులు, డైరెక్టర్స్, సభ్యులు పాల్గొనాలని, ఈ వైద్య శిబిరానికి క్లబ్ కార్యదర్శి ఎండి అనీఫ్ మెహమాన్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ కోశాధికారి గుమ్ముల మల్లేశం హాజరుకానున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ సమావేశానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మినర్సింహ్మ స్వామి ఫంక్షన్ హల్ లో, ఆలేరు మాజీ శాసనసభ సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , ఆలేరు మాజీ శాసనసభ సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరగగ ఆలేరు మండలం పట్టణం నుండి ఆ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, గంగుల శ్రీనివాసు, పుట్ట మల్లేశం, మొరిగాడి వెంకటేష్, ఒక్క రాంప్రసాద్, ఎస్ రెడ్డి మహేందర్ రెడ్డి, జూకంటి అనురాధ అనిల్, వడ్ల నవ్య శోభన్ బాబు, రచ్చ రామ్ నరసయ్య, మొరిగాడి అశోక్, కంతి మహేందర్, పరదే సంతోష్, కూల వెంకటేష్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, భారత ప్రభుత్వం నల్గొండ ఆధ్వర్యంలో "మై భారత్ వికసిత్ భారత్ -2047 అనే అంశంపై కళాశాల విద్యార్థులకు వకృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. విజేతలుగా ముగ్గురిని ఎంపిక చేశారు. వీరిలో ప్రథమ బహుమతి విజేతగా అఫ్రాన్ అఫిద్ నిలిచారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో అఫ్రాన్ అఫిద్ పాల్గొంటారని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ తెలిపారు. జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని సైదా సమీహ, తృతీయ బహుమతిని స్నేహాభాను లు గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతిని కుమారి శివాణి కైవసం చేసుకున్నారు.విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు అందజేసి,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడి కొండ నాయక్, కరుణ్, అంబేద్కర్, ఆంజనేయులు, మురళి, భవాని, భార్గవి, సంపత్ , సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ పాల్గొన్నారు.

అందని మిషన్ భగీరథ మంచినీరు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, మీరు సరఫరా అక్రమంగా జరగడంలేదని మండలంలోని గుండ్లగూడెం గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో వారానికి కేవలం రెండు రోజులు మాత్రమే భగీరథ మంచినీరు వస్తుండడంతో మంచినీరు సరిపోవడం లేదని వాపోతున్నారు. పంపుసెట్లు సైతం సరైన విధంగా వినియోగంలో లేకపోవడంతో మంచినీరు అందడం లేదు.గ్రామపంచాయతీలలో ప్రభుత్వ నిధులు విడుదల చేయకపోవడంతో మోటార్లు రిపేర్ చేయడానికి నిధులు వేచించాల్సి వస్తుండడంతో సర్పంచ్ల పరిస్థితి గోస వర్ణనాతీతం. ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో ఉదయం సమయాల వేళలో మిషన్ భగీరథ నీటి మంచినీటి సరఫరా ఉంటుంది. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఉదయం సమయాలలోనే మంచినీటి సరఫరా తగినంత విడుదల చేయాలని కోరుతున్నారు.

కొయ్యలగూడెంలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో జిల్లా మండల పరిషత్ పాఠశాలల బాల బాలికలకు దివీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.అనంతరం మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిటిసి సభ్యురాలు జెల్లా ఈశ్వరమ్మ వెంకటేశం మాట్లాడుతూ దివీస్ యజమాన్యం ఆర్థికంగా సహాయ సహకరాలు మండల వ్యాప్తంగా ఎంతో పేద పిల్లలకు ఉపయోగపడుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కైరంకొండ అశోక్ డాక్టర్లు జయంత్ కుమార్,సౌజన్య దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మోటకొండూరు మండలంలో 31మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.గత ప్రభుత్వ పలు పథకాలతో పాటు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలను ప్రతి లబ్దిదారులకు అందజేస్తామని బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మాణం చేసి, సొంత భవనాల్లో పాలన కొనసాగేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సర్పంచ్ వడ్డే బోయిన శ్రీలత, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ రామస్వామి లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జనవరి 10. 2024 | www.navatelangana.com

మంత్రి కోమటిరెడ్డిని పరామర్శించిన వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం హైదరాబాదులో పరామర్శించారు ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వారి వెంట తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బచ్చుపల్లి గంగాధర్ ఉన్నారు.

నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని నారాయణ పాఠశాలలో మంగళవారం మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆ ఇద్దరిలో.. ఎవరికి..?

- 2014 నుంచి చైర్మెన్ పీఠం కోసం బుర్రి
- 2018లో చైర్మెన్ పదవి కోసం అబ్బగోని

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మున్సిపాలిటీ పై కాంగ్రెస్ ఫోకస్ పెరుగుతోంది. మరోవైపు ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో ప్రస్తుత పాలకవర్గాల పైన అవిశ్వాస తీర్మానాలు ఊపందుకున్నాయి. సిట్టింగ్ చైర్మెన్లను గద్దె దింపితే ఆ స్థానంలో కొత్తగా ఎన్నికయ్యే చైర్మెన్ల గురించే ఇప్పుడు చర్చ నడుస్తోంది.





మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇలాకా నల్లగొండలో మున్సిపల్ చైర్మెన్ పదవి కోసం కాంగ్రెస్లో ఇద్దరు సీనియర్లు పోటీ పడుతున్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎ స్ నుంచి కాంగ్రెస్లో చేరిన వైస్ చైర్మెన్ అబ్బగోని రమేశ్ గౌడ్ చైర్మన్ పదవి ఆశిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి ప్రధాన అనుచరుడైన బుర్రి శ్రీనివాస్ రెడ్డికే మొదటి ప్రాధాన్యం ఉంటదని రాజకీయ నాయకులో చర్చ జరుగుతుంది. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్లో చేరిన అబ్బాగోని రమేశ్ గౌడ్ చైర్మెన్ ఇస్తామన్న హామీ మేరకే పార్టీలోకి వచ్చినట్టు సమాచారం.

కుర్చీ కోసం వెయిటింగ్.....

2014 నల్గొండ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు కాగా .. ఓసీలకు కేటాయించారు. ఆ ఎన్నికల్లో మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైర్మెన్ పదవి కోసం పోటీపడ్డారు. కానీ మంత్రి కోమటిరెడ్డి గుమ్మలకు అవకాశం ఇచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసిన మోహన్ రెడ్డి భార్య ఓడిపోయింది. దీంతో చైర్మెన్ ఛాన్స్ బీసీలకు దక్కింది. అప్పుడు అబ్బగోని రమేశ్ గౌడ్ భార్యను చైర్పర్సన్ చేయాలని అనుకున్నారు. అయితే అప్పటికే రెండు టర్మ్ లు గౌడ సామాజిక వ ర్గానికి అవకాశం ఇవ్వడంతో రమేశ్ భార్యకు మిస్ అయ్యింది. దీంతో బొడ్డుపల్లి లక్ష్మిని చైర్పర్సన్గా ఎన్నుకున్నారు. దీంతో బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అబ్బగోని రమేశ్ గౌడ్ ఫ్యామిలీకి చైర్మెన్ అయ్యే అవకాశం తొలి ప్రయత్నంలోనే చేజారగా.. వైస్ చైర్మెన్ పదవితో శీనివాస్ రెడ్డి సంతృప్తి పడ్డారు. నల్లగొండ మున్సిపాల్టీలో మొత్తం 48 వార్డులు ఉన్నాయి. నాలుగేండ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 20 మంది కౌన్సిలర్లు గెలవగా

కాంగ్రెస్ 20 మంది కౌన్సిలర్లు, బీజేపీ నుండి 6గురు ఎంఐఎం నుంచి ఒక కౌన్సిలర్ గెలుపొందారు. రెండేండ్ల క్రితం అనారోగ్యంతో 26 కాంగ్రెస్ కౌన్సిలర్ మృతి చెందారు. దీంతో అవార్డు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయంసాధించారు. మరో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బీఆర్ఎస్లో చేరడంతో ఆ పార్టీ బలం 22కి చేరింది. సందర్భంగా ఆ పార్టీ అభ్యర్థి అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఓటుతో చైర్మన్ పీఠం దక్కించుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 9 మంది కౌన్సిలర్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందగానే మరో 6 గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేశ్ గౌడ్ కలిసి ప్రస్తుత పాలకవర్గం మీద అవిశ్వాసం తీర్మానం పెట్టాలని కలెక్టర్కు తీర్మానం అందజేశారు. దీంతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి రెడ్డిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మొత్తం 48 మంది కౌన్సిలర్లు ఉండగా 47 మంది అవిశ్వాస కార్యక్రమానికి హాజరయ్యారు. అవిశ్వాసానికి అను

కూలంగా కాంగ్రెస్ పార్టీకి 41 మంది, బీఆర్ఎస్కు ఐదుగురు ఓటు వేశారు. అవిశ్వాసం నెగ్గడంతో చైర్మెన్ సైదిరెడ్డి పదవిని కోల్పోయారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ గైర్హాజరు కాగా వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ పిల్లి రామరాజు తటస్థంగా ఉన్నారు.

వీళ్లద్దరిలో అసలు చైర్మెన్ ఎవరు అవుతారనే దాని పైన సస్పెన్స్ నెలకొం ఇంకో ఏడాదిలో పాలకవర్గాల పదవీ కాలం పూర్తివుతుంది. ఇప్పుడు మున్సిపల్ చైర్మెన్గా ఎన్నికయ్యే వారే వచ్చే టర్మ్ వచ్చే ఎన్నికల్లో ఆయనే కొనసాగుతారని పార్టీలో చర్చ జరుగుతుంది. ఇప్పుడు ఉన్న రిజర్వేషన్లే వచ్చే టర్మ్ కూడా ఉంటాయి. కాబట్టి ఇప్పుడు ఎన్నికయ్యే చైర్మెన్ పైనే సర్వత్రా ఆసక్తి నెలకొంది. మెజార్టీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి వైపే ఉన్నారని చెబుతున్నారు. అదే నిజమైతే రమేశ్ గౌడ్ కు ఏ పదవి దక్కుతుందనేది ఇప్పటికైతే సస్పెన్స్.

2020 ఎన్నికల్లో మరోసారి చేజారిన పీఠం

2020 ఎన్నికల్లో కాంగ్రెస్ చైర్మెన్ అభ్యర్థి బుర్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రకటిం చడంతో ఎన్నికల్లో కౌన్సిలర్ల గెలుపు కోసం గట్టిగానే కష్టపడ్డారు. 48వార్డు లకుగాను 20చోట్ల కాంగ్రెస్ గెలిచింది. బలం చాలకపోవడంతో ఇండిపెడెంట్ ఒకరు, బీజేపీ కౌన్సిలర్ల సపోర్ట్ చైర్మెన్ కావాలని భావించారు. కానీ తీరా పాలకవర్గం ఎన్నికల టైంలో బీజేపీ హ్యాండ్ ఇచ్చి, బీఆర్ఎస్కు సపోర్ట్ చేయడంతో శ్రీనివాస్ రెడ్డికి మరోసారి చైర్మెన్ ఛాన్స్ చేజారింది.

ఇక బీఆర్ఎస్లో అబ్బగోని రమేశ్, పిల్లి రామరాజు యాదవ్ లు చైర్మెన్ కోసం పో టీపడ్డారు. 2020 ఎన్నికలకు ముందు కాంగ్రెస్లో ఉన్న రమేశ్ గౌడ్ చైర్మెన్ పదవి ఆఫర్ చేయడంతో బీఆర్ఎస్లో చేరారు. కానీ అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆయన ప్రధాన అనుచరుడు మందడి సైదిరెడ్డికి చైర్మెన్ పదవి కట్టబెట్టారు. చైర్మెన్ కావాల్సిన రమేశ్ చివరకు వైస్ చైర్మెన్పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ ఎత్తు ల్లో భాగంగా చైర్మన్ కావాల్సిన శ్రీనివాస్ రెడ్డి, రమేశ్ గౌడ్ గత రెండు టర్మ్ ల పాలనలో వైస్ చైర్మెన్ పదవులతోనే సంతృప్తి చెందారు.

వర్గపోరాటాల ద్వారానే మతోన్మాద బీజేపీని అడ్డుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ -చౌటుప్పల్



వర్గ పోరాటాల ద్వారానే మతోన్మాద బీజేపీని అడ్డుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్హాల్లో రెండు రోజుల నిర్వహిస్తున్న ఆ పార్టీ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల మొదటి రోజు మంగళవారం రాష్ట్ర రాజకీయ పరిణామాలు, కర్తవ్యాలు అనే అంశంపై ఎస్.వీరయ్య బోధించారు. మతోన్మాద బీజేపీ ఎదుగుదల రాష్ట్ర భవిష్యత్తుకు ప్రధాన ఆటంకం కానుందన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో 13.9శాతం ఓట్లు సాధించి బీజేపీ రెట్టింపయ్యిందన్నారు. ఈ పెరుగుదల రానున్న రోజుల్లో పెద్ద ప్రమాదానికి సూచిక అన్నారు. ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలు బలంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బలపడలేదన్నారు. బూర్జువా పార్టీలు బీజేపీని మతోన్మాద పార్టీ అని చెప్పే ధైర్యం కూడా చేయలేకపోతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా చూసినట్టయితే వామపక్ష పార్టీలు, ఒక లల్లూప్రసాద్యాదవ్ తప్ప బీజేపీని విమర్శించిన పార్టీలే లేవన్నారు. బడా బూర్జువా శక్తులకు కాంగ్రెస్, బీజేపీల నాయకులు ప్రతినిధులుగా ఉంటున్నారన్నారు. మతోన్మాదాన్ని నిలువరించగలిగిన శక్తి ఎర్రజెండాకే ఉందన్నారు. దేశంలో బీజేపీ మతం పేరుతో రాజకీయం చేస్తుందన్నారు.

బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ అహంభావ వైఖరే కారణం

బీఆర్ఎస్ ఓటమికి ఆ పార్టీ నాయకత్వ పోకడతోపాటు కేసీఆర్ అహంభావ వైఖరి ప్రధాన కారణమన్నారు. భూస్వామ్య పోకడలు, ప్రజాస్వామ్య ఉల్లంఘన ప్రజలు సహించలేకపోయారన్నారు. నీళ్లు, నిధులు, నియమకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో అమలుచేయకపోవడం వల్ల యువత, మధ్యతరగతి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. గత ప్రభుత్వాలు చేపట్టనన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుచేసిన బీఆర్ఎస్కు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, దళితబంధు, ధరణి వంటి పథకాల వల్ల అత్యధిక మంది ప్రజలు పడ్డ ఇబ్బందులే ప్రభుత్వ మార్పుకు కారణమయ్యాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయం అనుకున్న బీజేపీ కర్నాటక ఎన్నికల అనంతరం డీలా పడిపోయిందన్నారు. బీజేపీ అధ్యక్షునిగా ఉన్న బండి సంజయ్ పేపర్ లీకేజీ కేసులో ఇరుక్కోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అఖిలభారత నాయకత్వ చొరవ వల్ల కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగి 1.8శాతం ఓట్ల తేడాతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టగలిగిందన్నారు. ఈ తరగతుల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్డి.జహంగీర్, ఆహ్వానసంఘం అధ్యక్షులు బూర్గు కృష్ణారెడ్డి, కార్యదర్శి ఎమ్డి.పాషా, కోశాధికారి బండారు నర్సింహా, ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, మేక అశోక్రెడ్డి, మంగ నర్సింహులు, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా నాయకులు దాసరి పాండు, అవ్వారు రామేశ్వరి, బుచ్చిరెడ్డి, పార్టీ మున్సిపల్ ఫ్లోర్లీడర్ గోపగోని లక్ష్మణ్, జిల్లా, మండల, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దేవాదుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా పరిధిలోని తిరుమలగిరి, నాగారం మండలాలలో దేవాదుల ప్రాజెక్టు కాలువలకు సబందించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నందు దేవాదుల ప్రాజెక్ట్ సంబంధించి కాలువల తవ్వకం పై భూసేకరణ సర్వే పనులు నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. తిరుమలగిరి, నాగారం మండలాల పరిధిలో 180 ఎకరాల భూమి కాలువల తవ్వకాల కొరకు సర్వే సత్వరమే చేపట్టాలని, అట్టి భూములను సర్వే చేయుటకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయుటకు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.డి. ల్యాండ్ రికార్డ్స్ నాగేందర్, ఈ. ఈ దేవాదుల ప్రాజెక్ట్ ప్రవీణ్, డి.ఏ.ఓ శ్రీలత, తహసీల్దర్లు తిరుమలగిరి రమణారెడ్డి, నాగారం వి.బ్రహ్మయ్య, సెక్షన్ పర్యవేక్షకులు నాగేశ్వర రావు పాల్గొన్నారు.

మాతా ,శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మాతా శిశు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంతు కె జెండగే వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల వివరాలను పరిశీలించారు. మాతాశిశు ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపరచుకోవాలని, ఓపీ ల సంఖ్య పెరగాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరిగేలా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని, డెలివరైన తరువాత కూడా వారి ఇంటికి వెళ్లి తల్లి బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, బీపీ షుగర్ పేషెంట్లకు ప్రతి నెలా సకాలంలో మందులు అందించాలని తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠాలను చదివించారు. ఇంటి వద్ద హోం వర్క్ పూర్తి చేసుకొని చక్కగా చదువుకోవాలన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎంపిఓ ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, రహిమున్నీసా ఉన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతు కె. జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం అడ్డగూడూరు, వలిగొండ మండల అభివృద్ధి కార్యాలయాలలో నిర్వహిస్తున్న అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజలు అదించిన దరఖాస్తుల కంప్యూటరీకరణను తనిఖీ చేశారు. దరఖాస్తు దారుల వివరాలు నమోదు చేసేటప్పుడు తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏయే పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో ఆ వివరాలన్నీ నమోదు చేయాలని, గడువులోగా కంప్యూటరీకరణ పూర్తి కావాలని, దరఖాస్తుల నమోదు అనంతరం దరఖాస్తులను తిరిగి జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో తహసీలుదారు శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి అధికారులు చంద్రమౌళి, గీతారెడ్డి, ఎంపిఓలు ప్రేమలత, కేదారీశ్వర్ పాల్గొన్నారు.



మండల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా పలు శాఖల సంబంధిత అధికారులు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ పథకాలు ఎంతమందికి అందాయి వాటి వలన ఎంతమంది లబ్ధి పొందుతున్నారు వాటి వివరాలు తెలియజేశారు. కూచిపూడి ఎంపీటీసీ శంకర శెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడం లేదని పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య గణవేయంగా తగ్గిపోయింది అని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరుటకు విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని అన్నారు. మండలంలో వంటకాలువలు మరమ్మత్తులకు నోచుకోకుండా కనుమరుగైపోతున్నాయని అన్నారు. కొంతమంది వెంచర్లు ఏర్పాటు చేసి కాలువల పైన గునలు ఏర్పాటు చేయడంతో పొలాలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూచిపూడి గ్రామంలో చెరువు ఉంది కానీ ఎస్ఎస్పి కాలువలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాలలోకి వెళ్లడానికి రోడ్లు చిన్నగా ఉండటం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు పోసేటప్పుడు కమిషన్లు కక్కుర్తి పడి నాణ్యత లోపాలతో పోయడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయన్నారు.. గ్రామాలలో స్మశాన వాటికలు సరైన మౌలిక వసతులు విద్యుత్ నీరు లేక ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. సత్వరమే సమస్యలు పరిష్కరించాలని కోరారు.సమావేశానికి కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, ఎంపీడీవో విజయశ్రీ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలి

- ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడీఏ

నవతెలంగాణ-మిర్యాలగూడ



షాపుల యాజమాన్యం రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని ఏడీఏ పోరెడ్డి నాగమణి ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని శ్రీ వెంకటరమణ ఫర్టిలైజర్ ఏజెన్సీలను ఆమె ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ యాప్లో భాగంగా రికార్డులను పరిశీలించి నివేదికను ఆన్లైన్లో సమర్పిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ కమిషనర్ లాగిన్లో ఈ యాప్ను పొందుపరిచారన్నారు.వారంలో రెండు రోజులపాటు ఆరు షాపులను సందర్శించి రికార్డులలో పరిశీలించి వాటి వివరాలను యాప్లో నమోదు చేయాలని సూచించారు. అందులో భాగంగానే రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఏరోజుకారోజు స్టాకు వివరాలను రికార్డులో నమోదు చేసుకోవాలని సూచించారు అధికారుల నిర్వహణలో అలసత్యం వహించవద్దని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒకలక్షా పదివేలా లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉందన్నారు.ఈ సీజన్లో సుమారు 70 వేల ఎకరాలలో పంట సాగు చేశారని తెలిపారు.ప్రస్తుతం వాతావరణంలో చలి ఎక్కువగా ఉండడం వల్ల అగ్గి తెగుళు పంటలకు సోకుతున్నాయని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని తెగుళ్ల నివారించుకోవాలన్నారు. పంటకు అవసరమైన పోషకాలు అందే విధంగా మందులను పిచికారీ చేయాలన్నారు.ప్రస్తుతం 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

జాన్పహాడ్ ఉర్సును విజయవంతం చేయండి



- అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-పాలకవీడు

ఈనెల 25,26,27వ తేదీలలో జరిగే జాన్పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు.మంగళవారం జాన్పహాడ్ దర్గాలో,జేపీఎస్ ఫంక్షన్హాల్లో హుజూర్నగర్ ఆర్డీఓ జగదీశ్వర్రెడ్డి అధ్యక్షతన ఉర్సు సమీక్షాసమావేశంలో ఆమె మాట్లాడారు.దర్గా పరిసరప్రాంతాల్లో డెక్కన్, పెన్నా సిమెంట్ యజమాన్యం మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. శూన్యపాల్ బ్రిడ్జి మీదుగా దామచర్ల వెళ్లే రహదారిలో గుంతలలో భక్తులు ప్రయాణించే పరిస్థితి లేదని,తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఎంపీపీ గోపాల్ మాట్లాడుతూ అలింగాపురం నుంచి వచ్చే దారి మూలమలుపులలో తొలగించాలన్నారు. కోదాడ డీఎస్పీ ప్రకాష్ హుజూర్నగర్ సీఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ అధికారులు ముందుగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని, ఆ ప్రదేశంలో లైటింగ్ నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.ఉర్సుకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా 500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 3 వైద్య శిబిరాలు ఏర్పాటుచేశామన్నారు.మిర్యాలగూడ కోదాడ డిపో నుంచి అధిక సంఖ్యలో బస్సులు నడపాలని తెలిపారు. దర్గా పరిసర ప్రాంతాల్లో తాత్కాలిక పనులు కాకుండా శాశ్వతంగా సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు,నేరేడుచర్ల తహసీల్దార్లు శ్రీదేవి,సైదులు, ఎంపీడీఓ వెంకటాచారి, శంకరయ్య, పాలకవీడు ఎస్సై లింగయ్య, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దవూర ఎంపీడీఓగా గోళ్ల లక్ష్మీ

నవతెలంగాణ-పెద్దవూర



పెదవూర నూతన ఎంపీడీవోగా గోళ్ళలక్ష్మి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెద్దవూరలో ఎంపీఓగా, ఇన్చార్జి ఎంపీడీఓగా కొంతకాలం పనిచేశారు. ఆతరువాత పెద్దవూరకు ఎంపీడీఓ దుబ్బ శ్యామ్ బాధ్యతలు చేపట్టడంలో ఎంపీఓగా గోళ్ళలక్ష్మి అనుముల మండలం హాలియా ఎంపీడీఓగా పదోన్నతిపై వెళ్లారు.ఇక్కడ గతంలో పనిచేసిన ఎంపీడీఓ రమేశ్దీనదయాళ్ ఎన్నికల సమయంలో నకిరేకల్ నుంచి పెద్దవూరకు వచ్చారు.ఎన్నికల అనంతరం రమేష్ దీనదయాళ్ నకిరేకల్కు వెళ్లారు.దీంతో అనుముల మండలం ఎంపీడిఓ లక్ష్మీ డిప్యూటీషన్పై పెద్దవూర ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు.ఎంపీఓ విజయకుమారి,కార్యదర్శులు ఎంపీడీఓకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ- చండూర్



పేదల పాలిటి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో మేడిపల్లి లక్ష్మణ్ కుమారుడు గౌతమ్ బ్రెయిన్ లో గడ్డ ఉన్నట్లు వైద్యులు చెప్పడంతో మానసికంగా ఆరోగ్యం క్షీణిస్తుందని, పెద్ద మొత్తంలో ఆపరేషన్ కు ఖర్చవుతుందని డాక్టర్లు తెలుపగా, స్థానిక కాంగ్రెస్ నాయకులైన కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేశ్ యాదవ్ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా రూ.2,50,000 ఎల్వోసి ని మంజూరు చేపించి మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయం లో బాలునికి అందించారు. ఆపరేషన్ కు ఖర్చు ఎక్కువైనా భరిస్తామని, డాక్టర్లతో మాట్లాడతానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బాలుని తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, కల్లెట్ల మారయ్య ముజ్జు, నల్లగంటి మల్లేశ్, వెంకన్న, గంజి వెంకటేశ్వర్లు, రావిరాల రాజు, చెరిపెల్లి సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినయను అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని యూనివర్సిటీ ఆఫ్ గ్రీన్విచ్ లండన్ ఇంటర్నేషనల్ బిజినెస్లో ఎంబీఏ సీటు సాధించిన ఇరుగ దింఢ్ల అభినయను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంగళవారం అభినందించి సన్మానించారు.నిరుపేద కుటుంబంలో కష్టపడి పట్టుదలతో చదివి లండన్ కళాశాలలో సీటు దక్కించుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు.అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో విద్యుత్ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొర్ర రాంసింగ్నాయక్, విద్యార్థిని తండ్రి శ్రీనివాస్,లోకసాని శ్రీధర్రెడ్డి,నాయిని నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి యూనుస్,విద్యుత్ ఏఈ చందునాయక్, విద్యుత్ కాంట్రాక్టర్లు సంతోష్,పర్వతాలు, వెంకటేశ్వర్లు,పాండు, రాజు,కనకాచారి, శ్రీనివాస్గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

11న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నార్కట్పల్లి

మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 11న స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు..

శ్రీరాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు

నవతెలంగాణ-రామన్నపేట



భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు బొడ్డు శ్రీరాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు కోరారు.మంగళవారం మండలకేంద్రంలో అకాల మరణం పొందిన శ్రీరాములు భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ వృత్తిపై ఆదారపడి జీవిస్తున్న శ్రీరాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు గాదె నరేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, గొరిగె ఆదిమల్లయ్య, గ్రామ పంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము, దుర్క నర్సింహ్మా, నకిరేకంటి శ్రీను, నూకల సైదులు, తన్నీరు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జనవరి 10. 2024 | www.navatelangana.com

వర్షిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

వర్షిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బీఎల్ఆర్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తక్కువ ఖర్చుతోనే మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ చైర్మన్ కూటాల రాంబాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిద్దునాయక్, మేకల శ్రీనివాసరావు, గోవర్ధన చారి లున్నారు.



గొప్ప సంఘకర్త షేక్ ఫాతిమా

నవతెలంగాణ-మిర్యాలగూడ

జ్యోతిరావు పూలే సావిత్రి భాయి పూలే తో కలిసి విద్యా బోధన చేసిన భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఫాతిమా షేక్ జయంతిని పురస్కరించుకొని స్థానిక మిర్యాలగూడలోని ముస్లిం మైనార్టీ కళాశాలలో మంగళవారం ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు మౌజం హుస్సేన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.



బీజేపీని నిలువరించేందుకు లౌకికశక్తులు ఐక్యం కావాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో మతోన్మాద బీజేపీని నిలువరించేందుకు లౌకిక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో పార్టీ మిర్యాలగూడ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్నదని విమర్శించారు. గడిచిన 10 ఏండ్ల కాలంలో ప్రభుత్వ రంగసంస్థలను అమ్మివేసిందన్నారు. దేశసంపాదనను ఆధాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగం 50సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరిందని తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. జమిలి ఎన్నికలు జరపడం అంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యస్ఫూర్తిని దెబ్బ తీయడమే అవుతుందన్నారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు కోవిడ్ తర్వాత ఉపాధి కోల్పోయరని, చిన్న చిన్న ఉద్యోగాలు చేసి కుటుంబాలను పోషించుకుంటున్న వారి జీవితాలు అప్పుల పాలయ్యాయన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీశారని విమర్శించారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు చేసిన వారికి అండగా బీజేపీ అండగా ఉంటుందన్నారు. గుజరాత్ హైకోర్టు



బిల్కిస్ భాను అత్యాచార నిందితులను విడుదల చేస్తే బీజేపీ నాయకులు వారిని ఊరేగించి స్వాగతించడంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెలువెత్తాయన్నారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ఏనాడూ దాని గురించి స్పందించలేదన్నారు. బిల్కిస్ భానును అత్యాచారం నిందితులకు గుజరాత్ హైకోర్టు ప్రకటించిన క్షమాభిక్షను సుప్రీంకోర్టు కొట్టివేసిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, సీనియర్ నాయకులు పగిడోజు రామూర్తి, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, ఉన్నం వెంకటేశ్వర్లు, కందుకూరు రమేశ్, గోవిందరెడ్డి, పొదిల శ్రీను, మట్టపల్లి వెంకటేశ్వర్లు, లింగయ్య, వెంకన్న, మంగ, శాఖ కార్యదర్శి నగేష్, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా ప్రజాపాలన అభయహస్తం ఆన్‌లైన్

- మండలంలో 16920 దరఖాస్తులు
- 50 బృందాలతో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ
- గడువులోపు ఆన్‌లైన్ పూర్తి చేస్తాం
- ఎంపీడీవో జి.యాదగిరిగౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు డిసెంబర్ నెల 28 నుంచి జనవరి ఆరో తేదీ వరకు మండల వ్యాప్తంగా నాలుగు బృందాలతో 29 గ్రామపంచాయతీలో అభయహస్తం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల వ్యాప్తంగా 17 వేల దరఖాస్తులు ఐదు గ్యారెంటీ ల స్కీముల కోసం వచ్చినట్లు ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ నవతెలంగాణ తో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన హామీల్లో ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచి మొదటి హామీని పూర్తి చేసుకుంది. మిగతా ఐదు స్కీములలో లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులను ఈనెల ఆరో తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే మండలంలో 35% ఆన్లైన్ పక్కగా పూర్తయింది.

మండలంలో 16920 దరఖాస్తులు.

మండలంలోని 29 గ్రామపంచాయతీలో లబ్ధిదారులు ఐదు స్కీముల కోసం 16920 మంది దరఖాస్తులు చేసుకున్నారు దీంతోపాటు రేషన్ కార్డు కోసం మరో 4122 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొండపాక గూడెం 293, షేర్బావి గూడెం 208, ఏపీ లింగోటం 626, మాధవ ఎడవల్లి 515, బ్రాహ్మణ వెల్లంల 1130, ఎనుగుల దోరి 22 2, దాసరి గూడెం 295, చిప్పలపల్లి 183, చెరువుగట్టు 603, నెమ్మాని 804, షా పల్లి 506, బెండల్ ప హాడ్ 298, చిన్న తుమ్మల గూడెం 56 6, చిన్న నారాయణపురం 260 తిరుమలగిరి , 151, మాండ్ర 549, గోపులాయిపల్లి 525, ఎల్లారెడ్డిగూడెం 1010, పల్లె పహాడ్ 403, నార్కట్ పల్లి 2485, నక్కలపల్లి 684, బాజ కుంట 173 అక్కినపల్లి 867 ఔరవాణి 655 చౌడంపల్లి 276 పోతి నేని పల్లె 221



అమ్మనబోలు 1341 తొండ్ల యి 683, దీంతోపాటు ఇతర దరఖాస్తులు 4122 రాగా మొత్తం 21042 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

50 బృందాలతో దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ

ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ చేసేందుకు గాను మండలంలోని మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం 50 మంది బృందాలతో దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ రాత్రి పగలు నిర్వహిస్తున్నారు. ఆన్లైన్ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి వెంకయ్య తహసిల్దార్ పద్మ ఎంపీడీవో యాదగిరి గౌడ్ పర్యవేక్షిస్తున్నారు.

గడువులోపు ఆన్లైన్ పూర్తి చేస్తాం
ఎంపీడీవో జి యాదగిరిగౌడ్

అభయాసం దరఖాస్తులను ఈనెల 17వ తేదీ లోపు పూర్తి చేయాల్సి ఉండగా ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు దరఖాస్తులను రాత్రి పగలు అని తేడా లేకుండా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న అధికారులు ఇతర సిబ్బందితో వేగంగా సంపూర్ణంగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ పేర్కొన్నారు.



ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలుచేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాకలక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నిడమనూరు

ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీ లను కచ్చితంగా అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం నిడమానూరు లో సిపిఎం పార్టీ



కార్యాలయం లో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు, సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజల తిరస్కారానికి గురైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ విధానాల కన్నా, ఆ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో కన్నా, కేసీఆర్ నియంతృత్వ, రాచరిక పాలన కాంగ్రెస్ కు కలిసి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేక చర్చ ప్రారంభమైందని, సరైన విధి విధానాలు రూపొందించి పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత బంధు, గృహలక్ష్మి గత ప్రభుత్వం ప్రకటించి మంజూరు చేసిన లిస్టును గ్రౌండింగ్ చేసి విడుదల చేయాలన్నారు. రబీ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు పెట్టుబడి సాయం ఇంకా అందలేదని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండు లక్షల రుణమాఫీని వెంటనేఅమలు చేయాలని కోరారు. ఎన్నికలు గెలుపు ఓటమిలు లక్ష్యం కాకుండా సీపీఐ(ఎం) ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, భవిష్యత్తులో కూడా పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య, నలబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, కోదండ చరణ్ రాజు, పాలోజి సుదర్శన్, ముత్యాల కేశవులు, భాష పాక సైదులు, మెరుగు రాములు. తదితరులు పాల్గొన్నారు.

20,21వ తేదీల్లో వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు మాదకద్రవ్య వ్యసనం-దానిని నియంత్రించడం ఎలా అనే అంశంపై వారికి తెలిసిన భాషలో వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పైన ఈ నెల 20, 21 తేదీల్లో పోలీసు ఆడిటోరియంలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ చందన దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులను ఆరు వర్గాలుగా విభజించామని ప్రైమరీ స్కూల్ అనగా 2,3,4 తరగతి విద్యార్థులు, అప్పర్ ప్రైమరీ స్కూల్ 5,6,7 విద్యార్థులు, హైస్కూల్ 8,9,10 తరగతి విద్యార్థులు, హయ్యర్ సెకండరీ స్కూల్ 11వ, 12వ తరగతి విద్యార్థులు, డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా విద్యార్థులు పీజీ స్థాయి విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సబ్జెక్టులో మీ సంబంధిత పాఠశాలలు,కళాశాలలో విద్యార్థులందరికీ పోటీలు నిర్వహించి, ప్రతి పోటీలో ఒక్కో కేటగిరీ నుండి ఒక అబ్బాయి, ఒక అమ్మాయిని ఎంపిక చేసి జాబితాను తొందరగా ఈ నెల 19 జనవరి 2024 లోపు అన్ని పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు జిల్లా పోలీస్ కార్యాలయానికి తెలియజేయాలని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకుఒక విలువైన బహుమతి అందిస్తామని తెలిపారు.

మా అమ్మ ఆత్మహత్య చేసుకోలేదు..హత్య చేశారు..

- కుమారుడు సింహాద్రి ఆరోపణ

నవతెలంగాణ-మద్దిరాల



మా అమ్మ కుంచం కళమ్మ (46) ఆత్మహత్య చేసుకోలేదని మా తండ్రి కుంచెం వెంకన్న కొంతమంది సహకారంతో బలవంతంగా పురుగుల మందు తాపించి హత్య చేశారని మృతురాలి కుమారుడు కుంచం సింహాద్రి ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నేను ఇంటి వద్ద లేని సమయంలో సోమవారం సాయంత్రం సుమారు ఆరు గంటల సమయంలో మా ఇంట్లో మా అమ్మ ఒక్కతే ఉన్న సమయంలో మా నాన్న మరి కొంత మంది సహకారంతో బలవంతంగా పురుగుల మందు తాపించారని గట్టిగా కేకలు వేయగానే చుట్టూ ప్రక్కల వారు వచ్చే సరికి వారు వెళ్లిపోయారని చికిత్స నిమిత్తం సూర్యాపేట లోని ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిదని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి హత్య చేసిన వారి పై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు. తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బ్రమ్మ మురారిని వివరణ కోరగా మృతురాలి కుమారుడు సింహాద్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులు ఆపొద్దు

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం నుండి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరైన వెంటనే లబ్దిదారులకు అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు . మంగళవారం మండల కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజాస్వామ్యాన్ని విస్మరించి పాలించిన కెసిఆర్ కు రాష్ట్ర ప్రజలు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పడంతో ఫామ్ హౌస్ పరిమితం చేయడంతో నిజమైన తెలంగాణ ఇప్పుడు వచ్చిందని ప్రజల వద్దకే ప్రజాపాలన తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఏ పని ఉన్న ఇక్కడ నా క్యాంప్ ఆఫీస్ కి వస్తే పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు . బెల్ట్ షాపులు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని దానికోసం ప్రజలంతా నాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మునుగోడు మండల తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్ ,డిసిసిబి డైరెక్టర్ మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , సర్పంచులు తాటికొండ సంతోష సైదులు , మిరియాల వెంకటేశ్వర్లు , బొజ్జ సుజాత శ్రీను , జాల వెంకన్న యాదవ్ , పగిళ్ల బిక్షమయ్య , వల్లూరి పద్మ లింగయ్య , బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు ఉన్నారు.



యాసంగి పంటలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-నాంపల్లి

యాసంగిలో నమోదు చేసిన పంటల పరిశీలనలో భాగంగా నాంపల్లి మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో మంగళవారం మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య పంటలను పరిశీలించారు. వరి, ఇతర పంటలను సర్వే నంబరుల వారిగా పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. వివిధ రకాల పంటలను సాగు చేసే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేసి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కుమార్, రైతులు నర్సింహ, సత్తయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రాల అభివృద్ధి

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

నవతెలంగాణ-నూతనకల్



కేంద్ర ప్రభుత్వ నిధులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలో బత్తిని లింగయ్య నివాసగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో తెలంగాణ రాష్ట్రంలో సీసీరోడ్ల నిర్మాణం, రైతు వేదికలు, శ్మశానవాటికలు వంటి నిర్మాణాలు జరిగాయన్నారు. ఉపాధిహామీలో లక్షలాది మందికి పని కల్పిస్తున్నామని తెలిపారు. ప్రధాని మోడీ రైతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరికి రూ.2వేల చొప్పున ఏడాదికి మూడుసార్లు ఆర్థిక సాయం అందజేస్తున్నారని, చిరు వ్యాపారాలకు ప్రధానమంత్రి ముద్రలోన్లు,పీఎంఈజీపై వంటి స్కీంల ద్వారా చిరు వ్యాపారులకు అతి తక్కువ వడ్డీకే రుణసౌకర్యం కల్పిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి ,సంక్షేమపథకాలను లబ్ధిదారులకు అందేలా వివరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి మూడోసారి మోడీని ప్రధానమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ ,మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామ పంచాయతీలో పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించి సర్పంచులను ఆదుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు హైదరాబాద్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల కింద గెలిచిన సర్పంచుల పదవీ కాలం మరో 22 రోజుల్లో పదవి కాలం ముగుస్తున్నదన్నారు. సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



మహిళలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో మంగళవారం కల్యాణ లక్ష్మీ చెక్కులను (వై ఎస్ ఎన్ గార్డెన్) షాదీఖానాలో పంపిణీ చేశారు. మండలంలో 64చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మిగిలిన రాని చెక్కులను ఆర్డీవో ద్వారా తొందరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. కల్యాణ లక్ష్మీ వల్ల బాల్యవివాహాలు తగ్గాయని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, కౌన్సిలర్లు గుత్తాశమంతా రెడ్డి, సంగు భూపతి, గూడెం సర్పంచ్ లు వంగల శ్రీశైలం, పులగం పద్మ యాదిరెడ్డి, నాయకులు కె వెంకటేశ్వరరాజు , ఎం ఏ ఎజాజ్, ఎండి జైనద్దీన్, బిజన భాస్కర్, పిక్క శ్రీనివాసు, ఎగిడి శ్రీశైలం, పోరాల్ల సతీష్, తాళ్లపల్లి మహేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మహిళా,శిశు,వికలాంగులు,వయోవృద్ధులు శాఖ జిల్లా తెలంగాణ పోలీస్,జిల్లా ఎక్సైజ్,యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యం లో కొత్త బస్ స్టాండ్ నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు మాదకద్రవ్యాల నిర్మూలనకు సామాజిక అవగాహనా ర్యాలీని కలెక్టర్ యస్.వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం జ్యోతిపద్మ,జిల్లా సంక్షేమ అధికారి,మహిళ, శిశు, వికలాంగులు సీనియర్ సిటిజన్ల శాఖ అధ్యక్షతన నిర్వహించి, మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దన్నారు. జీవితాలను, వృత్తిని నాశనం చేసే మాదకద్రవ్య వ్యసనానికి గురికాకుండా విద్యార్థులను, యువకులను మార్గదర్శకం చేయడంలో కళాశాలల్లో ఏంటి డ్రగ్ కమిటీలు ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిలబడాలన్నారు. అనంతరం విద్యార్థులచే మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ కోటాచలం, డీఐఈఓ కృష్ణయ్య, డీఈఓ అశోక్,డ్రగ్ ఇన్ స్పెక్టర్ సురేందర్, ఎక్సైజ్,పోలీస్ అధికారులు,కార్యాలయ సిబ్బంది,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒత్తిడి నివారణకు వనభోజనాలు

- ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి

నవతెలంగాణ-యాదగిరిగుట

నిత్యం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఎంతో శారీరక మానసిక వత్తిడికి గురవుతున్నారని, ఆ వత్తిడిని నివారించడానికి వనభోజనాలు, క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని నల్లగొండ రీజనల్ మేనేజర్ ఎస్. శ్రీదేవి అన్నారు. మంగళవారము యాదగిరిగుట్ట డిపో పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులతో కలిసి వనభోజనాలు, క్రీడల కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులను , కార్మికులను ఉత్తజపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అందరి ఉద్యోగుల కంటే ఎక్కువగా వత్తిడికి గురవుతారని ఆమె అన్నారు. ఇలాంటి వనభోజనాలు, క్రీడలు, వారికి ఉపశమనం కల్గిస్తాయని ఆమె అన్నారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో ఉన్న కార్మికులు, ఉద్యగులతో కలిసి ఆమె వనభోజనాలు చేసారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి. శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ఎం. హుస్సేన్, ఎం ఎఫ్, ఏడీసీ, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

రామయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన నోముల సోమయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత పున్నయ్య, నాయకులు చింత శ్రీకాంత్, శేఖర్, గౌతమ్, లెనిన్, మధు, మహేష్ పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం దీపోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు మంగళహారతులతో వచ్చి గోదా రంగనాథ స్వామికు ఘనంగా పూజలు నిర్వహించారు. బాసుదేవ్ పాండే ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు, విజయలక్ష్మి, లక్ష్మి, సంప్రద, సునిత, సువర్ణ, నాగమణి, సూర్య కళ , రాజేశ్వరి, లీల, మాధవి, కలమ్మ, అరుణ , శ్రీలత యాదమ్మ, స్వాతి భారతమ్మ ,లావణ్య ,రమ్య ,సాత్విక రేణుక ,ఉష ,రమ్య ,సామ్రాజ్యం, శ్రావణి పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానంపై సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానం పై చర్చించేందుకు సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 లోని నిబంధన ప్రకారం సంఘం అధ్యక్షుడిపై అవిశ్వాసం ప్రవేశ పెడుతున్నామని సంఘం సభ్యులు జిల్లా సహకార అధికారికి గత డిసెంబర్ 15న ఆర్జిని సమర్పించారు. ఈ మేరకు ఆయన అవిశ్వాస తీర్మానం పై చర్చించుటకు సమావేశం ఏర్పాటు చేశారు.

ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటయింది. గ్రామానికి చెందిన జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ గత కొన్ని ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏడుగురు వ్యక్తులతో కలిసి సంస్థ ఏర్పాటు చేసుకొని సోమవారం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అధ్యక్షుడు మేడి హరికృష్ణ సారథ్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన సంవత్సర డైరీలు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

: నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి తమ సొంత ఖర్చులతో తయారుచేసిన 2024 నూతన సంవత్సర డైరీలను మంగళవారం మండలంలోని సర్పంచులకు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఉపాధిహామీ, ఐకేపీ సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుకుమార్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పసునూరు గ్రామంలో మంగళవారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోజెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పోగుల దివ్యగోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ పసునూరు రామచంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అబ్బాస్, బీజేపీ జిల్లా నాయకులు పోగుల వెంకట్ రెడ్డి, బూరుగు హరి, బుడిగ వెంకటయ్య, వీరమల్ల సందీప్‌గౌడ్, రాజు యాదవ్, ఆలయ పూజారి శ్రీమన్నారాయణ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మండల ప్రముఖ్ కర్నాటి శ్రీహరి, హనుమాన్ శక్తి జాగరణ జిల్లా కార్యదర్శి పానగంటి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఈనెల 22న అయోధ్యలో జరగబోయే శ్రీరాముని ప్రాణ ప్రతిష్టాపన ఉత్సవానికి ఉమ్మడి జిల్లాలోని బొమ్మలరామారం మండలం పెద్ద పర్వతాపూర్ గ్రామంలో గల శ్రీ సాయి దామం ఆశ్రమం సాయిదత్త పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభుజీకి ఒక్కరికే అరుదైన గౌరవం దక్కింది.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రజాప్రతినిధులు సాయిదామంలో రామానంద ప్రభుజీకి ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుంచి 46 మంది ప్రభుజీలకు ఆహ్వానం అందినట్టు అందులో ఉమ్మడి జిల్లా నుండి రామానంద ప్రభుజికి ఒక్కరికే ఆహ్వానం అందడం ఎంతో సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ సహాయ కార్యదర్శి తోట భాను ప్రసాద్,జిల్లా కోశాధికారి చామ రవీందర్,కార్యదర్శి వేణు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

రాజపేట : మండలంలోని పారుపల్లి, కుర్రారం గ్రామంలో మంగళవారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరామ నామస్మరణతో భజనలు చేస్తూ ఇంటింటికి వెళ్లి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను అందజేస్తూ అయోధ్య ఫోటో కరపత్రం అందజేశారు. మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రామచంద్ర రెడ్డి, బర్మ శ్రీశైలం జూకంటి ప్రవీణ్, బుడిగె కర్ణాకర,మహేష్, శ్రీధర్, ఉదయ్ , శ్రవణ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : మండలంలోని ఎల్లగిరి గ్రామంలో శివాజీ నగర్ అయోధ్య రామ మందిరం శ్రీరాముడి అక్షింతలు సర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డి మంగళవారం ఇంటింటికి పంపిణీ చేశారు.రిక్కల ఇందిరసత్తిరెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జన్మ పుణ్యక్షేత్రం అయోధ్య రామ మందిరం విశ్వభగవానుడి ప్రతిరూపంగా అభివర్ణిం చారు.ఈ కార్యక్రమంలో మారగోని అశోక్ గౌడ్, మారగోని దేవేందర్ గౌడ్,రిక్కల భాస్కర్ రెడ్డి,రిక్కల గోపాల్ రెడ్డి,సుర్కంటి జంగారెడ్డి,సురకంటి నాగరాజు రెడ్డి పాల్గొన్నారు

గుండెపోటుతో రామ శ్రీనివాస్ మృతి

నవతెలంగాణ-రాజాపేట

అమ్మ ఒడి, మోక్షారామం, పద్మశాలి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త రామా శ్రీనివాస్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. వరంగల్ వాసి అయినా రాజపేట మండలంలో ఎనలేని సేవలందించారు. రాజపేట మండల కేంద్రానికి చెందిన ఎక్కల దేవి శోభారాణిని వివాహం చేసుకోవడంతో మామ సొంత మండలం కావడంతో ఆయన మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు అందజేయ డంతో పాటు దుప్పట్ల పంపిణీ చేశారు. పలు గ్రామపంచాయతీలకు చెత్త సేకరణకు తోపుడుబండ్లను అందించారు. స్మశాన వాటికలలో పూర్తి వసతులను ఏర్పాటు చేసి రామ శ్రీనివాస్ తన సహృదయాన్ని చాటుకున్నారు. శోభారాణి విద్యాబుద్ధులు నేర్చుకున్న రాజపేట ఉన్నత పాఠశాలలో సమావేశం షెడ్డును రామా శ్రీనివాస్ శోభారాణి దంపతులు ఏర్పాటు చేశారు. తన భార్య శోభారాణి ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులందరికీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా భోజన వసతి రామ శ్రీనివాస్ ఏర్పాటు చేశారు.మొక్కల పెంపకం,ప్లాస్టిక్ వస్తువుల నివారణ, భవిష్యత్తు తరాలకు పారిశుద్ధ్య, కలుషితంలేని వాతావరణం అందించేందుకు రామా శ్రీనివాస్ నిరంతరం శ్రమించి ఎందరికో మార్గదర్శకులయ్యారు. పర్యావరణ పరిరక్షణ కోసం రామ శ్రీనివాస్ దశాబ్దాల కాలంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి లక్షల రూపాయలను వెచ్చించారు. నిరాడంబరం నిష్కల్మషం లేని రమా శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల వేలాదిమంది కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన మృతి తీరని లోటు అని అన్నారు. రామా శ్రీనివాస్ ఆదర్శప్రాయుడని కొనియాడారు.

ఆరు గ్యారెంటీల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పై సైబర్ నేరగాళ్ల కన్ను వేశారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరు సైబర్ మోసగాళ్ల వలలో పడొద్దని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలపై ఆన్లైన్ లో మీకు ఒక ఓటీపీ వస్తుందని ఆ ఓటీపీ చెప్పాలని సైబర్ మోసగాళ్లు మోసపూరిత మాటలు చెబుతారన్నారని పేర్కొన్నారు. ఎలాంటి ఓటీపీలు చెప్పవద్దని కోరారు.

డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సర క్యాలెండరర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తమసమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సంఘ కార్యకలాపాలు కొనసాగించడానికి ఒక భవనం ఇవ్వడానికి పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల సురేందర్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బంటు నాగేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సైదాచారి, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ,డివిజన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రామా శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గుండెపోటు తో మృతి చెందిన తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామా శ్రీనివాస్ మృతి పట్ల పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో స్థానిక అమర వీరుల స్తూపం వద్ద ఆయన చిత్రప టానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘాల నాయకులు పున్న రాములు తిరందాస్ వేణు గోపాల్ మాట్లాడుతు రామా శ్రీనివాస్ మృతినీ యావత్ పద్మశాలి సమాజానికి తీరని లోటని అన్నారు పద్మశాలిల ఐక్యత కు ఎంతో కృషి చేశారని అన్నారు..ఆయన స్వంత జిల్లా వరంగల్‌లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, చిలువేరు బిక్షం, కృష్ణవేణి శ్రీనివాస్, కొంగరి నారాయణ, వాలుగుండ బ్రహ్మం, చిలుకూరి శ్రీనివాస్, జెల్ల లక్ష్మీనారాయణ, రాపోలు సత్యనారాయణ, గుంటి బ్రహ్మయ్య, ముసిని ప్రసాద్, దువ్వ చంద్రశేఖర్, రాపోలు పరమేష్, మారం శ్రీనివాస్ చేగుండి మురళి బీసీ జేఏసీ.. తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని డీసీసీ సంయుక్త కార్యదర్శి బొడ్డు నాగరాజు పేర్కొన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవక ముందే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. ఆరు లక్షల కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని విమర్శించారు. అధికారంలకు వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసిన విషయాన్ని ప్రతిపక్ష నాయకులు మర్చిపోవద్దన్నారు. రానున్న 100 రోజులలో ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు.

మాయ మాటలు చెప్పి భూములు లాక్కున్నారు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాయ మాటలు చెప్పి మా భూములు లాక్కున్నారని ఆరోపిస్తూ ఆలేరు పట్టణానికి చెందిన భూ బాధితులు మంగళవారం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎయిర్‌పోర్ట్ వస్తుందని భూములు పోతాయని చెప్పిన మాటలకు మోసపోయామని, తమ భూములు ఇప్పించి న్యాయం చేయాలని మహిళా రైతులు కోరారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా దుబ్బ రామకృష్ణ

నవతెలంగాణ-భువనగిరి

ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా దుబ్బా రామకృష్ణను ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సాధన ఫేస్ట్ ఆఫ్ క్రియేటివిటీ-2024

నవతెలంగాణ-దేవరకొండ

స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం సాధన ఫేస్ట్ ఆఫ్ క్రియేటివిటీ-2024 ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సీసీఈ జెయింట్ డైరెక్టర్ ,ప్రొఫెసర్ జి. యాదగిరి, జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షులు భాను నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు, కళాశాల సిపిడిసి కార్యదర్శి పీజే సాంసన్ ,పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గాజుల రాజేష్, పల్లా దేవేందర్ రెడ్డి ,కే. మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ .రామరాజు, సాధన ఫేస్ట్ కోఆర్డినేటర్ ఎన్ బాలు, డాక్టర్ శారదా దేవి, డాక్టర్ కె.వృద్ధి, లింగమయ్య, లింగారెడ్డి ,జి. కోటయ్య, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రేణుక, ఎస్ కే. అరిఫా, డాక్టర్ ఎం. మకట్ లాల్, కళాశాల విద్యార్థిని ,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజపేట

దళిత రత్న అవార్డు గ్రహీత, ఐఎన్‌టీయూసీ,-327 బోనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇంజ మహేష్ జన్మదినం సందర్భంగా సోమవారం, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు,బీర్ల ఐలన్న, ఆయన నివాసంలో, శాలువతో ఘనంగా సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ నాయకులు, సగ్గు లక్ష్మణ్,బూడిద మధు, మంద భాను తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మంగళవారం సీపీఐ కార్యాలయంలో 2024 పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ టౌన్ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ 2024 పార్టీ సభ్యత్వాన్ని శాఖలకు సభ్యులకు అందజేసి గ్రామ శాఖలో యువకులు విద్యార్థులకు యువ మహిళలకు రైతు కూలీలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య ,సీనియర్ నాయకుడు మాజీ మండల కార్యదర్శి పేరపు రాములు, జాన్ అమ్మ జాంగిర్ బి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుర్షిదుకి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌనన్

ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగ మంగళవారం ఎన్నికైన ఎండి ఖుర్షీద్ పాషా ను, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శలువతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమాల అశోక్, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎజాజ్, గాజుల దశరథ జర్నలిస్టులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-డిండి

అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, జనవరి12న 16 లౌకిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే చలో పార్లమెంట్ మార్చ్ పోస్టర్‌ను డిండి మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సూరిగి వినయ్‌కుమార్,నాయకులు జోసెఫ్ భాను, మేఘన, మాధవి జావేద్, చరణ్, చందన, సైదులు, సృజన్, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.